# బ్రహ్మాబాబా యొక్క విశేష శిక్షణ - బాప్‌దాదా ఇద్దరి యొక్క స్మృతి స్వరూపంగా అవ్వండి, తండ్రిని అనుసరించండి.....18-1-14

ఈరోజు అందరి మనస్సుల్లో విశేషంగా బ్రహ్మాబాబా యొక్క స్మృతి నిండి ఉంది. ఈనాటి విశేష స్మృతిచిహ్నం - బ్రహ్మాబాబా సాకారం నుండి అవ్యక్త రూపంలో పాత్రను అభినయించటం. కనుక బాప్‌దాదా చూశారు, అమృతవేళ నుండి ప్రతీ ఒక్క బిడ్డ యొక్క మనస్సులో విశేషంగా బ్రహ్మాబాబా కళ్ళల్లో నిండి ఉన్నారు. ఈ స్మృతిచిహ్న రోజునే బ్రహ్మాబాబా అవ్యక్త పాత్ర అభినయించడానికి నిమిత్తమయ్యారు. సాకార రూపంలో బాబాతో కలయిక జరుపుకున్నవారు కొద్దిమందే ఉన్నారు. వారి మస్తకంలో బ్రహ్మాబాబా యొక్క చరిత్ర మరియు మాట, వరదానం స్మృతిలో ఉన్నాయి. వారు కొద్దిమందే ఉన్నారు, ఇప్పుడు వృద్ధి ఎక్కువ జరిగింది కానీ ఇప్పుడు కూడా అవ్యక్త రూపంలో పాలన ఇస్తున్నారు. బ్రహ్మాబాబాని స్మృతి చేస్తూ సాకార రూపంలో పాత్ర అభినయించిన దాని నుండి ప్రేరణ తీసుకున్నవారు, తోడుగా ఉన్నవారు కొద్దిమందే ఉన్నారు కానీ ఇప్పుడు మీరందరు కూడా తోడుగా అయ్యారు. మీరు సాకార రూపంలో చూడలేదు కానీ ఇప్పుడు అవ్యక్త రూపంలో పాలన పొందుతున్నారు. అయితే బ్రహ్మాబాబా నుండి అవ్యక్త రూపంలో పాలన పొందుతున్నవారు చేతులెత్తండి. సాకారంలో లేకుండా అవ్యక్తం అయ్యాక వచ్చిన వారు చేతులెత్తండి. అవ్యక్త బ్రహ్మ ఇప్పుడు కూడా ఎంత పాలన ఇస్తున్నారు! అవ్యక్తరూపంలో. శివబాబా అయితే మీ తోడుగానే ఉన్నారు కానీ బ్రహ్మాబాబా కూడా ఇప్పుడు ఆకార రూపంలో పాలన ఇస్తున్నారు ఎందుకంటే బ్రహ్మాబాబా సాకార తనువులో ఉన్న కారణంగా స్థాపన సమయంలో చాలా మంచి పాత్రను అభినయించారు. బ్రహ్మాబాబాతో పాటు బ్రాహ్మణులు కూడా ఉన్నారు. బ్రహ్మాబాబాతో పాటు సాకారంలో ఉన్నవారు చేతులెత్తండి. కొద్దిమందే. ఇక్కడికి వచ్చిన వారిలో కొద్దిమందే ఉన్నారు, ఇంకా కొంతమంది ఉన్నారు వారి వారి అవకాశాలలో వస్తున్నారు.

ఈరోజు బ్రహ్మాబాబా యొక్క రోజు, అమృతవేళ నుండి అందరి మనస్సులో శివబాబాతో పాటు బ్రహ్మాబాబా స్మృతి కూడా ఉంది. సాకారంలో బ్రహ్మాబాబా నుండి పాలన పొందిన వారు చేతులెత్తండి. పెద్దగా ఎత్తండి, పెద్దగా. కొద్దిమంది ఉన్నారు. కొద్దిమందే. ఇప్పుడు ఇక అవ్యక్త బ్రహ్మ యొక్క పాలన తీసుకుంటున్నారు అందువలనే బ్రాహ్మణులు అని పిలవబడుతున్నారు. సాకార బ్రహ్మతో పాటు పాత్ర అభినయించటం, ఇది కూడా భాగ్యానికి గుర్తు కానీ ఇప్పుడు కూడా బాప్ దాదా ఇద్దరు కలిసి పిల్లలందరికీ సేవ చేస్తున్నారు. మీరు ఎంత భాగ్యవంతులు! బాప్‌దాదా పిల్లల యొక్క భాగ్యాన్ని చూసి ఓహో పిల్లలూ ఓహో అని పాడుతున్నారు. కనుక బ్రహ్మాబాబా పాలన యొక్క విశేష పాత్ర, బాప్‌దాదా ఇరువురినీ అనుసరించండి ఎందుకంటే అందరు బ్రహ్మాబాబాని మనస్సుతో జ్ఞాపకం చేస్తున్నారు మరియు ఈ విశేష రోజున అమృతవేళ నుండి మనస్సులో బాప్ దాదా ఇద్దరి యొక్క శిక్షణలు తరచుగా స్మృతి వస్తూ ఉన్నాయి. బ్రహ్మాబాబా యొక్క విశేష శిక్షణ - బాప్ దాదా యొక్క స్మృతి స్వరూపులుగా అవ్వండి. కేవలం ఒక్క శివబాబానే కాదు, ఒక్క బ్రహ్మాబాబానే కాదు, ఇద్దరినీ స్మృతి చేయండి. ఇద్దరి పాలన మిమ్మల్ని ముందుకి తీసుకు వెళ్తూ ఉంది. ఈ విశేష రోజు సందర్భంగా విశేషంగా బ్రహ్మాబాబా యొక్క స్మృతి అందరి మనస్సులో ఉంది మరియు తండ్రిని అనుసరిస్తున్నారు ఎందుకంటే మీ వలె బ్రహ్మాబాబా కూడా

Created by Universal Document Converter

సాకారంలో ఉన్నారు కదా! బ్రహ్మాబాబా సదా చెప్తారు -బాప్ దాదా ఇద్దరినీ అనుసరించండి. ఎలాగైతే బ్రహ్మాబాబా సాకారంలో ఉండేవారో, సాకారంలో పాత్ర అభినయిస్తూ పిల్లలతో ఎలా ఉండేవారో, బయట సేవలో ఎలా ఉండేవారో అలా మీరు కూడా బ్రహ్మాబాబాని అనుసరించండి. బాప్‌దాదా చూశారు, పిల్లలు ఇద్దరినీ అనుసరిస్తూ నడుస్తున్నారు. రోజూ అమృతవేళ బాప్‌దాదా అలా అనుసరించే గారాభ పిల్లలకు విశేష ప్రియస్మృతులు ఇస్తారు. ఓహో పిల్లలూ! ఓహో!! అనే వరదానం ఇస్తారు. ఈరోజు బ్రహ్మాబాబా యొక్క స్మృతిచిహ్నా రోజు. ఉదయం నుండి బ్రహ్మాబాబాకి అనేక సంవత్సరాలు పాలన చేసిన విషయం గుర్తుకు వస్తుంది. బ్రహ్మాబాబా ఎలా చేశారు? నిరాకార బాబా నుండి ఎంత ప్రేమ తీసుకున్నారు మరియు ఇచ్చారు. ఈరోజు బ్రహ్మాబాబాని చూసిన వారు తక్కువమంది కానీ ఎవరైతే బ్రహ్మాబాబాని సాకారంలో చూశారో వారు పెద్దగా చేతులెత్తండి. మంచిది. వీరందరు, అంటే ఎక్కువ మంది తర్వాత వచ్చిన వారు. బ్రహ్మాబాబా సమయంలో వచ్చిన వారు చేయి ఎత్తండి. తర్వాత వచ్చిన వారు చేయి ఎత్తటం లేదు కదా! ఈరోజు బ్రహ్మాబాబా విశేషంగా పిల్లలందరికీ పాత వారైనా కొత్తవారైనా కానీ ఇద్దరికీ మనస్సుతో చాలా చాలా స్మృతినిచ్చారు. బ్రహ్మాబాబా మీ ఎదురుగా వచ్చేశారా? ఎదురుగా వచ్చేశారా, చేయి ఎత్తండి. అందరి మనస్సులోకి వచ్చారు కదా ఎందుకంటే చిత్రం అయితే అందరు చూశారు కదా!

ఈరోజు బాప్ దాదా ఇద్దరూ వెనువెంట స్మృతి వస్తున్నారు కానీ ఈరోజు విశేషమైన రోజు కనుక ఎవరైతే పాలన పొందారో బ్రహ్మాబాబా ద్వారా వారి స్మృతి ఎక్కువ వస్తుంది. బ్రహ్మాబాబాతో పాటు ఎవరైతే ఉన్నారో, ప్రత్యక్షంగా పాలన పొందారో వారిని విశేషంగా స్మృతి చేస్తూ వారి తలపై చేతితో నిమిరారు. ఇలా అయితే అందరికీ చేశారు కానీ మొదట వారికి ఆ తర్వాత అందరికీ. ఈరోజు బ్రహ్మాబాబా యొక్క రోజు కనుక బ్రహ్మాబాబా మీ ప్రతీ ఒక్కరికీ విశేష స్మృతి నిచ్చారు. మంచిది. ఇప్పుడిక సమయం అయ్యింది. మంచిది.

ఈరోజు బ్రహ్మాబాబా యొక్క విశేషతలు చూశారు లేదా విన్నారు అదేవిధంగా అనుసరిస్తున్నారు కదా! మీ వలె బ్రహ్మాబాబా సాకారంలో ఉంటూ, సర్వుల సంబంధంలోకి వస్తూ ప్రత్యక్ష జీవితం విన్నారు లేదా చూశారు కదా. కనుక బ్రహ్మాబాబా ఈరోజు విశేషంగా బాప్ దాదా ఇద్దరినీ అనుసరించే పిల్లలను ఎదురుగా తెచ్చుకుని విశేష ప్రియస్మృతులు ఇచ్చారు. అయితే బ్రహ్మాబాబా యొక్క స్మృతిని స్వీకరించారా? మనస్సుతో చాలా చాలా ప్రేమనిచ్చారు. ప్రేమ అంటే ఫాలో ఫాదర్ అనే వరదానం లభించటం. అయితే అందరు బాప్‌దాదాని ఫాలో చేస్తున్నారు కదా! చేస్తున్నారు, చేతులెత్తండి. బ్రహ్మాబాబాని అయితే చూడలేదు కానీ చరిత్ర విని మనస్సుతో బ్రహ్మాబాబాతో కలయిక జరుపుకుంటూ అనుసరిస్తున్నారు కదా! పిల్లల గురించి బ్రహ్మాబాబా కూడా సంతోషిస్తున్నారు కనుక అనుసరించడాన్ని ఎప్పుడూ వదలకండి, బాప్ దాదా ఇద్దరినీ అనుసరించండి. ఎందుకంటే బ్రహ్మాబాబా మీలానే సాకారంలో పాత్ర అభినయించారు మరియు పాస్ అయిపోయారు. ఈరోజు బ్రహ్మాబాబా పాస్ అయినందుకు స్మృతిచిహ్నాం. బ్రహ్మ మరియు శివబాబా ఇద్దరినీ ఫాలో అవుతున్నారా? అనుసరిస్తున్నవారు చేతులెత్తండి. మంచిది, అందరు ఎత్తుతున్నారు. చాలా చాలా శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

ఈరోజు అమృతవేళ అవ్యక్త బ్రహ్మాబాబా విశేషంగా హృదయ పూర్వకంగా అతి స్నేహ

Created by Universal Document Converter

రూపంతో ప్రతీ ఒక్క బిడ్డను అతి స్నేహంతో సాకారంగా ప్రత్యక్షం చేసుకుని చాలా ప్రియస్మృతులను ఇచ్చారు. మీరు చూశారు, సాకార రూపంలో ఎంత ప్రేమనిచ్చేవారంటే అది చూస్తూనే మనస్సులో సంపూర్ణంగా తయారవ్వాలనే ఉత్సాహ ఉల్లాసాలు వచ్చేసేవి. బ్రహ్మాబాబాతో సాకారంగా పాత్ర అభినయించిన స్మృతులు మీ అందరి మనస్సుల్లో ఉంటాయి కదా! చూడలేదు కానీ విన్నారు కదా! బ్రహ్మాబాబా సాకారంలో ఏమేమి చేశారో! ప్రీతి యొక్క రీతిని ఏవిధంగా నిలుపుకున్నారో! సేవ పట్ల కూడా ప్రీతి యొక్క రీతిని నిలుపుకున్నారు. తండ్రిని అనుసరించేవారే కదా! చేసిన వారు, చేస్తున్న వారు చేతులెత్తండి. చేస్తున్నారు కూడా, చేస్తున్నారు. ఎందుకంటే బ్రహ్మాబాబా అంటే అందరికీ ప్రేమ కదా! సాకారంలో చూడకపోయినా కానీ బ్రహ్మాబాబా యొక్క పాలన గురించి వింటూనే దానిని అనుసరించాలి అనే సంకల్పం మనస్సులో వస్తుంది.

ఈరోజు విశేషంగా బ్రహ్మాబాబా యొక్క స్మృతిచిహ్న రోజు. బ్రహ్మాబాబా ప్రతీ జోన్‌లోని ప్రతీ బిడ్డను ఎదురుగా తెచ్చుకున్నారు. జోన్‌లో అయితే మీరందరు కూడా ఉంటారు కదా, ఒకొక్కరికీ ప్రియస్మృతులు ఇచ్చారు. స్మృతి లభించిందా? చేతులెత్తండి. ఓహో పిల్లలూ! ఓహో!! అని చాలా ప్రేమతో స్మృతి చేశారు. గారాభ పిల్లలూ ఓహో! మరియు ఇప్పుడు కూడా బ్రహ్మాబాబా అవ్యక్త రూపంలో కలుసుకుంటూ ఉన్నారు. అందరు బాప్‌దాదా యొక్క పాలనలో నడుస్తున్నారు కదా! లేక అప్పుడప్పుడు మిస్ అవుతున్నారా? ఎవరైతే నడుస్తున్నారో, బ్రహ్మాబాబా మరియు శివబాబా ఇద్దరినీ అనుసరించాలనే ధ్యాస, ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నవారు చేతులెత్తండి. మంచిది. కొంతమంది పిల్లలు బ్రహ్మాబాబాని చూడలేదు కానీ ఆయన మా తండ్రి అని తెలుసు కదా! బ్రహ్మాబాబాని స్మృతి చేస్తూనే సాకారంలో పాలనలో శక్తి వచ్చేస్తుంది. కొందరికి కష్టమనిపిస్తుంది కదా! ఈనాటి ప్రపంచంలో అనుకరణ అనేది కూడా కష్టం అయిపోయింది కానీ బ్రహ్మాబాబా ఎంత యదార్ధంగా పాత్రను అభినయించారో కదా! అలాగే తండ్రిని అనుసరించండి. బ్రహ్మాబాబా కూడా ఎదుర్కొన్నారు (పరిస్థితులు) కానీ పాస్ అయిపోయారు. మీ అందరికీ ఇదే ధృడ సంకల్పం ఉంది కదా - అంతిమం వరకు పాత్రను అభినయిస్తూనే పాత్రలో పాస్ అవ్వాలని, జరిగే ఉంది. జరిగే ఉందా లేక జరగాలా? జరిగే ఉంది, నిశ్చయం ఉంది కదా! విజయం పొందే సమయం, సంగమయుగం యొక్క విశేషత. సమయం యొక్క విశేషతను ఉరయోగిం చుకుంటూ వెళ్ళండి. బాప్‌దాదాలను అనుసరించే వరదానం సంగమయుగానికి ఉంది. అందరు వరదానాన్ని ఉ పయోగిం చుకుంటున్నారు, చేతులెత్తండి. బ్రహ్మాబాబా మరియు శివబాబా, బాప్‌దాదా యొక్క వరదానం నడిపిస్తూ ఉంది.

**అకస్మాత్తు కంటే ముందుగా సంసిద్ధంగా ఉండి స్వయాన్ని శక్తిశాలిగా తయారుచేస్కోండి, సంతోషవంతంగా ఉంటూ సంతుష్టత యొక్క వాయుమండలాన్ని తయారుచేయండి, వెనువెంట ప్రతీ చోట సందేశాన్ని ఇచ్చే కార్యాన్ని పూర్తి చేయండి, ఇప్పడు ఎవరి నింద మిగలకూడదు....31-1-14**

Created by Universal Document Converter

ఈనాటి ఈ సభ స్నేహి మరియు స్మృతి స్వరూపం యొక్క స్థితిలో స్థితులై కనిపిస్తున్నారు. ప్రతీ ఒక్కరి మనస్సులో విశ్వ కళ్యాణం యొక్క ఉత్సాహ ఉల్లాసాలు నిండి ఉన్నాయి. ఎదురుగా ఉన్నా కానీ, దూరంగా ఉన్నా కానీ మొత్తం బ్రాహ్మణ పరివారం అందరి మనస్సులో స్నేహం నిండి ఉంది. ఇది ఆత్మ మరియు పరమాత్మల కలయిక యొక్క స్నేహం, ఇది చాలా అతీతమైనది మరియు అతి ప్రియమైనది. ఈరోజు బాప్‌దాదా నలువైపుల
ఉన్న పిల్లలందరినీ సమర్థ స్వరూపంలో చూస్తున్నారు. ఎక్కడ సమర్థం ఉంటుందో అక్కడ వ్యర్థం స్వతహాగానే సమాప్తమవుతుంది. సమర్థ తండ్రి మరియు సమర్థ పిల్లలు, ఇది సమర్థమైన ఆత్మ మరియు పరమాత్మల మిలనం, ఇది అతి ప్రియమైనది మరియు అతీతమైనది. ఈ మిలనం (కలయిక) కేవలం సంగమయుగంలోనే జరుగుతుంది. పరమాత్మ మరియు ఆత్మల యొక్క ఈ సాకార మిలనం కోట్లలో కొద్దిమంది ఆత్మలకే అనుభవమౌతుంది. పరమాత్మ మరియు ఆత్మల యొక్క ఈ మిలనం కల్పమంతటిలో ఇప్పుడే సంగమయుగంలోనే జరుగుతుంది. సౌభాగ్యశాలియే కాదు, పదమాపద భాగ్యశాలి ఆత్మలైన మీరు ఎదురుగా కలుసుకుంటున్నారు. ఈ సమయంలోనే అందరి మనస్సులకు ఈ మిలనం యొక్క భాగ్యం ప్రాప్తిస్తుంది. అందరి మనస్సులో నా బాబా, నా అనే అధికారం ఉంది.

బాప్‌దాదా ఈ సమయంలో ఇదే కోరుకుంటున్నారు – " నా బాబా " అనే అనుభవాన్ని ఇతరులకు కూడా చేయించండి, వారిని కూడా వారసత్వానికి అధికారులుగా చేయండి. ఈనాటి ప్రపంచంలో దు:ఖం అశాంతి వ్యాపించి ఉన్నాయి. సుఖం అల్పకాలికంగా ఉంది. అటువంటి ఆత్మలకు సదాకాలిక సుఖ శాంతులను కొంచెమైనా అనుభవం చేయించండి. ఎందుకంటే ఈ సమయంలోనే అనుభవం చేయించగలరు. ఆత్మలు పరమాత్మను కలుసుకునే వరదానం ఈ సమయానికే ఉంది. కల్పమంతటిలో ఆత్మ పరమాత్మల కలయిక, పరిచయం, సంబంధం, వారసత్వం ఈ సమయంలోనే ప్రాప్తిస్తాయి. కనుక ఇప్పుడు పిల్లలైన మీ ప్రతీ ఒక్కరికీ, మీరు అధికారులు కనుక ఆ ఆత్మలపై అనగా దేశంలోనైనా, విదేశంలోనైనా ఏ ఆత్మ వంచితం కాకూడదు అనే దయ మీకు సదా రావాలి. మీ విశేష కార్యం ఇదే – ఏ రకంగానైనా ఏ స్థానం పరిచయం అందకుండా వంచితం కాకూడదు, వారి నుండి నింద రాకూడదు. సేవ అయితే నలువైపుల చేస్తున్నారు కానీ మీ చుట్టుప్రక్కల ఏ స్థానం మిగిలకూడదు. మా తండ్రి వచ్చారు కానీ మాకు తెలియలేదు అనే నింద రాకూడదు. ఈ భాధ్యత నిమిత్త పిల్లలైన మీదే. ఎంత వీలైతే అంత సందేశాన్ని తప్పక ఇవ్వండి. ఏ స్థానం మిగిలిపోయింది అనేది వ్రాయండి. మాకు తెలయలేదు అనే నింద రాకూడదు. తెలియజేయటం మీ కర్తవ్యం, తెలుసుకున్నా తెలుసుకోకపోయినా అది వారిది. ప్రతీ ఒక్కరు మీ చుట్టుప్రక్కల స్థానాలను పరిశీలించండి ఏ గ్రామం అయినా సందేశం అందకుండా మిగిలిందా? భాగ్యం అనేది ఎవరిది వారిది కానీ సందేశమివ్వటం భాగ్యశాలి ఆత్మలైన మీ కర్తవ్యం. ప్రతీ ఒక్కరు మీ స్థానాన్ని లేదా చుట్టుప్రక్కల స్థానాలను పరిశీలించండి మీ స్థానం నుండి, తెలియలేదు అనే నింద రాకూడదు. చిన్న గ్రామం అయినా, పెద్ద గ్రామం అయినా, పట్టణం అయినా కానీ సందేశం ఇవ్వటం భాగ్యవంత ఆత్మలైన మీ కర్తవ్యం. మా చుట్టుప్రక్కల స్థానాలన్నింటికీ సందేశం అందిందా అని పరిశీలించండి. ఏ స్థానం నుండి నింద రాకూడదు. మా తండ్రి వచ్చారు కానీ మా తెలియజేయలేదు అని వారు అనకూడదు. పరిశీలించుకుంటున్నారు, బాప్‌దాదా చూస్తున్నారు


Created by Universal Document Converter

అయినా కానీ మరలా మీ మీ స్థానాలలో ఎంత చేయగలిగితే అంత చేయండి. ఎక్కడైనా ఎవరూ చేయకపోతే అక్కడ సందేశం ఇవ్వటం మీ కర్తవ్యం. చిన్న ఊరు అయినా కానీ మీరు ఉండే చోటుకి దగ్గర అయితే దానిని మీరు వ్రాసుకుని ఆ ఊరుకి సందేశం ఇవ్వండి. చిన్న చిన్న ఊరి వారు కూడా మిమ్మల్ని నిందించవచ్చు. మా తండ్రి వచ్చారు మాకు తెలిసింది అనాలి. మా తండ్రి అని అనాలి ఎందుకంటే అందరికీ తండ్రి కదా! మీరు మాకు ఎందుకు చెప్పలేదు అంటారు. అందువలన పరిశీలించుకోండి – మా స్థానం యొక్క నలువైపుల సందేశం అందిందా? అప్పుడిక మీ భాద్యత పూర్తవుతుంది. చిన్న ఊరు అని అనకండి ఎందుకంటే ఆ స్థానంలో ఉన్నవారు కూడా పిల్లలే కదా! ఎవరినైనా పంపించి తక్కువలో తక్కువ, మనందరి తండ్రి వచ్చేశారు అనేది అయినా వారికి తెలియాలి. ఏ కార్యక్రమం ద్వారానైనా మీ స్థానం అంతటినీ పూర్తి చేయండి. చిన్న ఊరే అయితే ఎవరినైనా పంపించి చేయించండి అంతే కానీ వంచితంగా మాత్రం మిగలకూడదు ఎందుకంటే సమయం అనేది అకస్మాత్తుగా రానున్నది, చెప్పి రాదు. మీ నలువైపుల సందేశం ఇచ్చే కర్తవ్యం తప్పకుండా చేయండి. ఒకవేళ మీ స్థానంలో చేయాల్సిన సేవ ఏమీ లేదనుకోండి మీ తోటి స్థానాల వారు ఉంటారు కదా వారికి చెప్పి వారిని నిమిత్తం చేయండి. ఏ ఆత్మ మిగలకూడదు. సందేశం లభించాలి, ఆ తర్వాత వారి భాగ్యం. కనుక ప్రతీ ఒక్కరు మీ స్థానాలను చూస్కోండి. ఇది చిన్న సందు, వీరు సామాన్య ప్రజలు అనకండి ఎందుకంటే వారు కూడా పిల్లలే కదా తండ్రి వచ్చారు అనేది వారికి కూడా తెలియాలి కదా! మీరు ఏ రకంగానైనా చేయండి కానీ మాకు తెలియలేదు అని మాత్రం అనకూడదు. ఇది మీ యొక్క భాద్యత ఎందుకంటే ఎలాంటి పరిస్థితులైనా ఏ సమయంలోనైనా రావచ్చు. మీ భాద్యతను మీరు పూర్తి చేయండి. ఎవరినైనా పంపించండి కానీ నింద రాకూడదు. మాకు తెలియదు అనకూడదు. ఎందుకంటే అకస్మాత్తుగా ఎలాంటి గొడవలైనా మొదలవుతాయి. కనుక మీ భాద్యతానుసారంగా మీ చుట్టుప్రక్కల గ్రామాలేవో చూసుకుని ఏవీ మిగిలిపోలేదు కదా అని చూడండి. ఒకవేళ ఇతరుల స్థానం అయితే వారిని సంప్రదించండి. సంప్రదించకుండా చేయకండి. సంప్రదించండి మరియు పూర్తి చేయండి. స్థానాన్ని ఎందుకంటే అకస్మాత్తుగా ఏదైనా కాగలదు. కనుక ఈరోజు బాప్‌దాదా దేశి, విదేశీ పిల్లలందరికీ సూచన ఇస్తున్నారు మీ స్థానాన్ని పరిశీలించుకోండి పెద్దవారిని సంప్రదించి వారి ద్వారా చేయించండి అంతే కానీ మిగలకూడదు. మీటింగ్ పెట్టుకుంటున్నారు కదా! దాంట్లో ఒకరికొకరు సలహాలు ఇచ్చిపుచ్చుకోవచ్చు. సమయం అనేది అకస్మాత్తుగా రానున్నదని బాప్‌దాదా చెప్తున్నారు కనుక చేస్తాం, అయిపోతుంది ఇలా అనకండి. ఇలాంటి సంస్కారం కొందరికి ఉంటుంది కానీ ఏ స్థానం మిగలకూడదు. బాప్‌దాదా అందరికీ ఇదే సూచన ఇస్తున్నారు. మీ స్థానాన్ని పరిశీలించుకోండి. ఒకవేళ ఇతరులు ఎవరైనా చేయాలి అనుకుంటు న్నట్లయితే వారిచేత కూడా చేయించండి ఎందుకంటే సమయంపై ఎలాంటి నమ్మకం లేదు. చిన్న చిన్న విషయాలు అకస్మాత్తుగా జరిగిపోతాయి. మీరు మీ స్థానాన్ని చూస్కోండి. చుట్టుప్రక్కల ఎంత ఏరియా మీకు ఉందో ఆ ఏరియా సందేశం అందకుండా లేదు కదా! నింద రాదు కదా!

ఇక మీరందరు బాబాకి గారాభమైన పిల్లలు, బాబా వారిగా అయ్యారు కదా కనుక ఎంతో గారాభమైనవారు. గారాల పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. ఓహో పిల్లలూ! ఓహో!! పురుషార్ధంలో అలసిపోకూడదు, ఏవొక చిన్న పెద్ద విషయాలు వస్తుంటాయి, ఎవరొకరి


Created by Universal Document Converter

సహాయం తీస్కోండి. ఎవరి సహాయం తీసుకోకూడదు అనుకుంటే యోగబలంతో పరిశీలించుకుని దానికి ఏదొక సహయోగాన్ని వెతకండి.

ప్రతీ ఒక్కరు చూస్కోవాలి మా ఏరియాలో మాకు సందేశం లభించలేదు అని ఎవరూ మిగలలేదు కదా! మీరనుకుంటున్నారు, ఈరోజు బాప్‌దాదా ఇలా ఎందుకు చెప్తున్నారు? అని. ఎందుకంటే బాప్‌దాదా చూశారు, కొంతమంది సిల్లలు తమ దగ్గర స్థానాల భాద్యత కూడా పూర్తి చేయలేదు. అందువలన బాప్‌దాదా సూచన ఇస్తున్నారు కారణంగానైనా, అకారణంగానైనా ఎవరి స్థానాలు అయినా మిగిలిపోతే దానికి పరిష్కారం ఆలోచించి సందేశం తప్పక ఇవ్వండి. ఈరోజు బాప్‌దాదా సూచన ఇస్తున్నారు - ఏ నింద రాకూడదు, మీరు చూస్తారు, వారి పరిశీలిస్తారు, వారితో పురుషార్ధం చేయిస్తారు, దీనికి కూడా సమయం పడుతుంది కదా! కనుక ఇప్పుడు మీ మీ స్థానాలను పరిశీలించండి. ఒకవేళ సేవ చేసేవారి సహాయం కావాలంటే మీ జోన్ వారికి చెప్పండి, వారు సహాయం చేస్తారు. కనుక ఈరోజు బాప్‌దాదా సేవా సూచన ఇస్తున్నారు. సేవతో పాటు మరో సూచన ఏమిటి? స్వయాన్ని సంపన్నం చేసుకునేటందుకు. స్వయాన్ని చూసుకునే తీరిక లేనంతగా సేవలో బిజీ అయిపోకండి. స్వయాన్ని చూసుకోండి మరియు సమయాన్ని కూడా చూడండి. ఇక అందరూ సంతోషచక్రవర్తులుగా ఉంటున్నారా? ఒకవేళ సంతోషంగా లేనట్లయితే మీకు ఎవరిపై నమ్మకం ఉందో, భావన ఉందో వారి నుండి సహయోగం తీస్కోండి ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు, చిన్న చిన్న విషయాలు ఏ సమయంలోనైనా వస్తాయి అందువలన స్వయాన్ని సంసిద్ధంగా ఉంచుకోవాలి, ఇది మీ భాద్యత. ఎవరు ఎంత చెప్పినా కానీ స్వయాన్ని స్వయం సంసిద్ధులుగా చేసుకోవాలి.

ఈరోజు బాప్‌దాదా సేవ మరియు స్వయం రెండింటిలో ఎవరెడీగా చేసేటందుకు సూచన ఇస్తున్నారు. ప్రతీ స్థానంలో సంతుష్టత యొక్క వాయుమండలం ఉండాలి. ఒకవేళ అసంతుష్టంగా ఉంటే ఎవరి సహయోగం ద్వారానైనా, ఎందుకంటే అవ్వటానికి అవి చిన్న చిన్నవే అయినా లేదా పెద్దవి అయినా కానీ తప్పకుండా స్వయం శక్తిశాలిగా అవ్వాలి. ఈరోజు బాప్‌దాదా ఈ విషయం గురించి సూచన ఇస్తున్నారు - అకస్మాత్తు కోసం తయారుగా ఉండండి. ఇలాగని నాకు తెలియదు అనకండి మరలా, జరగవలసిందే, అకస్మాత్తుగా జరుగుతుంది. మీరందరు మనస్సుతో తేలిక అయిపోయినప్పుడు అవుతుంది అందువలన బాప్‌దాదా సైగ చేస్తున్నారు - మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. బాబా కోరుకున్నవిధంగా బాబా సమానంగా, తెలుసుకోవటంలో అయితే అందరు తెలివైనవారు, బాబా కోరుకున్నవిధంగా మనసా - వాచా - కర్మణా, సంబంధ సంప్రదింపులు ఈ అన్ని విషయాలలో ఎలాంటి స్థితి ఉండాలంటే, ఒకవేళ అకస్మాత్తుగా ఏదైనా జరిగినా కానీ ఎదుర్కోగలరా? ఆంతరంగిక శక్తి కావాలి, ఆత్మ సదా ధ్యాసలో ఉండాలి, తీవ్ర పురుషార్ధిగా ఉండాలి. స్వ పరివర్తన అవ్వటంలో మరియు నలువైపుల పరివర్తనలో కూడా సహయోగి అవ్వటంలో రెండింటిలో పరిశీలించుకోవాలి.

ఇక అందరు ఓ.కె. కదా, చేయి ఎత్తండి. ఓ.కె., ఓ.కె., ఓ.కె. కదా? మంచిది బాప్‌దాదా ముందువారి చేతులను చూస్తున్నారు, వెనుక ఉన్న వారివి కనిపించటం లేదు, ఇప్పుడు వెనుక ఉన్నవారు ఎత్తండి. మంచిది - అందరికీ చాలా చాలా బాప్‌దాదా యొక్క దయ మరియు ప్రేమ సహిత ప్రియస్మృతులు, స్వీకరించండి. మాకు బాబా ప్రేమ తెలియదు అనుకునేవారు ఎవరూ

Created by Universal Document Converter

లేరు, ఎవరైనా ఉన్నారా? ఉన్నారా ఎవరైనా? లేరు కదా, తెలుసు కదా. పరమాత్మ ప్రేమ ఎలా ఉంటుందో, తెలుసా మీకు! తెలుసు అనేవారు చేతులెత్తండి. అందరు ఎత్తుతున్నారు ఇంకా పైకి ఎత్తండి. దించండి. చూడండి, బాప్‌దాదా చూశారు, చేతులైతే ఎక్కువ మంది ఎత్తుతున్నారు, మధ్యలో కొందరు మిగిలిపోయారు కానీ చాలామంది ఎత్తారు. ఒకవేళ ఎవరికైనా లోపల ఏదైనా అనుకుంటుంటే, చేయి ఎత్తటంలో సిగ్గుగా అనిపిస్తే, ఏదైనా విఘ్నం ఉంటే లేదా లోపల ఏదైనా అలజడి ఉంటే మీ దాదీలకు లేదా మీకు ఎవరిపై నమ్మకం ఉందో వారికి, పెద్ద దాదీకి లేదా దాదీలలో ఎవరికైనా చెప్పండి. మీలో ఉంచుకోకండి. ఏదొక విధంగా వైద్యం (పరిష్కారం) చేసుకుని వెళ్ళండి. ఎందుకంటే జరగాల్సింది అకస్మాత్తుగా జరుగుతుంది. ఆ సమయంలో పురుషార్ధం చేయలేరు. ఇప్పుడు చూస్కోండి, అకస్మాత్తుగా ఏదైనా జరిగితే, అలజడి జరిగితే స్వయాన్ని రక్షించుకునేటంత మరియు వాయుమండలంలో ప్రభావం వేసేటంత, ఇతరులకు కూడా సహాయకారులు అయ్యేటంత శక్తి ఉందా? ఇది పరిశీలించుకోవాలి. అర్ధమైంది కదా అందరికీ. అర్ధమైంది. చాలా తెలివైనవారు. బాప్‌దాదాకి మంచిగా అనిపిస్తుంది. ఇలా అనటం లేదు. తెలివైనవారే కానీ అప్పుడప్పుడు సమయానికి కాస్త సమయం తీసుకుంటున్నారు. మంచిది, నలువైపుల ఉన్న పిల్లలకు దూరంలోని వారైనా మరియు దగ్గరలోని వారైనా తమపై తాము ధ్యాస పెట్టుకున్నవారికి చాలా చాలా శుభాకాంక్షలు. మోసపోకూడదు, ధ్యాస పెట్టండి, పెడుతున్నారు మరియు పెడుతూ ఉండండి. ఏదైనా సహాయం కావలసి వస్తే నిమిత్తమైన వారి నుండి తీసుకోగలరు. ఎవరి నుండి తీసుకోవాలి అని అనరు కదా, నిమిత్తమైన వారు తెలుసు కదా, దాదీలు ఉన్నారు కదా! దాదాలు (పెద్ద అన్నయ్యలు) ఉన్నారు, దాదీలు (పెద్ద అక్కయ్యలు) ఉన్నారు. ఏ పొరపాటు మీలో ఉంచుకోవద్దు, ఒకవేళ పొరపాటు జరిగినా కానీ బాప్‌దాదా ముందు మనస్సుతో పశ్చాత్తాపపడి దానిని సమాప్తి చేయండి. మీలో దాచుకోకండి. బాప్‌దాదా ప్రతీ ఒక్కరి ఖాతా చూస్తే ఎలా ఉండాలి? ఓ.కె. వెరీగుడ్. ఇలా ఉన్నారు కదా? మంచిది, దీనికి చేతులెత్తండి. చేతులైతే అందరు ఎత్తుతున్నారు. చూడండి, దాదీ రండి, చేతులు చూడండి. చేతులెత్తండి, అందరు ఇలా ఉన్నారా? అందరు బావున్నారు, అవును కదా! రండి దాదీ, దాదీని తీసుకురండి. ఈరోజు మోహినీ రాలేదా? మంచిది, వచ్చేశారు.

## పరమాత్మ ప్రేమకి పాత్రులైన పిల్లలు ప్రేమను తీసుకుంటూ మరియు తీసుకుంటూ తండ్రిని అనుసరించి స్వయం కూడా నిర్విఘ్నంగా అవ్వండి మరియు మీ సమీపంలోని తోటి వారిని కూడా నిర్విఘ్నంగా తయారుచేయండి .... 14-2-14

ఈరోజు ప్రేమ సాగరుడు నలువైపుల ఉన్న ప్రతీ బిడ్డకి చాలా చాలా చాలా ప్రేమనిస్తున్నారు. పరమాత్మని ఈ ప్రేమ కల్పమంతటిలో ఈ సంగమ సమయంలోనే ప్రాప్తిస్తుంది. ప్రపంచంలోని వారు ఈరోజుని ప్రేమికుల దినోత్సవం అని అంటారు కానీ పిల్లలైన మీకు సంగమయుగం యొక్క ప్రతీ రోజు బాబా ప్రేమని ప్రాప్తింప చేసుకునే రోజు. ఈరోజు స్మృతిచిహ్న ప్రమాణంగా పిల్లలైన మీరు బాప్‌దాదా ముందు ఉన్నారు కానీ బాప్‌దాదా మనస్సులో నలువైపుల ఉన్న పిల్లలందరు


Created by Universal Document Converter

ఉన్నారు. విదేశంలో ఉన్నా, గ్రామంలో ఉన్నా కానీ ప్రతీ బిడ్డ బాబా యొక్క హృదయంలో ఉన్నారు. ఈ సంగమయుగంలోనే మీరు పరమాత్మ ప్రేమకి పాత్రులు కానీ ఈరోజు ప్రేమికుల రోజు కనుక బాప్‌దాదా కూడా నలువైపుల ఉన్న ఒకొక్క బిడ్డకి బేహద్ ప్రేమ, మనస్పూర్వక ప్రేమ, సదా ఉత్సాహ ఉల్లాసాలతో ఎగిరే ప్రేమ ప్రతీ బిడ్డకి, ప్రేమకి పాత్రులైన పిల్లలకి, ప్రతీ బిడ్డని ఎదురుగా తెచ్చుకుని ఇస్తున్నారు. మీరయితే సాకారంలో ఎదురుగా ఉన్నారు కానీ బాప్‌దాదా ఎదురుగా నలువైపుల ఉన్న పిల్లలు ఉన్నారు. ప్రేమకి పాత్రులైన పిల్లలు ప్రేమనిస్తున్నారు మరియు ప్రేమని తీసుకుంటున్నారు. ఈరోజు జరుపుకునేరోజు కనుక చెప్తున్నారు కానీ ప్రతీ బిడ్డ ప్రతీ సంగమ సమయంలో పరమాత్మ ప్రేమకి పాత్రులు. ప్రేమకి పాత్రులైన ఈ ఆత్మలు బాబాకి అతి ప్రియం, గారాభమైన పిల్లలు. పరమాత్మని ఈ ప్రేమ సంగమయుగంలో ఈ ఒక్క జన్మలోనే ప్రాప్తిస్తుంది. ఈ ప్రేమ అనేక జన్మల దు:ఖాలను బాధలను సమాప్తి చేసి సదా సంతోషమనే ఆహారాన్ని తినిపించేది. ప్రతీ బిడ్డ పరమాత్మ ప్రేమకి అధికారి ఆత్మ. ఈరోజు బాప్‌దాదా ప్రతీ బిడ్డ యొక్క ప్రేమని తీసుకుంటున్నారు కూడా మరియు ఇస్తున్నారు కూడా. మీరందరు కూడా ప్రేమ స్వరూప ఆత్మగా అయ్యి మీ స్వరూపాన్ని చూపిస్తున్నారు. ప్రతీ బిడ్డ యొక్క నయనాలలో, మస్తకంలో పరమాత్మ ప్రేమ నిండి ఉంది. ఇప్పుడు మీకు ప్రతీ ఒక్కరినీ అనగా ఇతర సోదర సోదరీలను పరమాత్మ ప్రేమకి పాత్రులుగా తయారుచేయాలనే ఉత్సాహ ఉల్లాసాలు సదా మనస్సులో ఉంటున్నాయి.

ఈరోజు బాప్‌దాదా చూస్తున్నారు, ప్రతీ బిడ్డ యొక్క మనస్సులో బాబా సమానంగా అవ్వాల్సిందే అనే
ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి. తండ్రిని అనుసరించేవారే కదా! ఎలాగైతే బాబాకి ప్రతీ బిడ్డతో ప్రేమ ఉంటుంది, పురుషార్థంలో నెంబరువారీ అయినా కానీ ప్రతీ బిడ్డతో బాబాకి ప్రేమ ఉంటుంది. విశేషంగా అమృతవేళ నలువైపుల ఉన్న ప్రతీ బిడ్డకి ప్రియస్మృతులు మరియు శక్తులను వరదానంగా ఇస్తారు. ప్రభు ప్రేమకి పాత్రులైన పిల్లల భాగ్యం ఇది. ఇప్పుడు బాప్‌దాదాకి మరొక సంకల్పం ఉంది, చెప్పమంటారా? చెప్పమంటారా, చేయవలసి ఉంటుంది. చేస్తాం అనేవారు చేతులెత్తండి. ధైర్యం అయితే చాలా బావుంది, బాప్‌దాదా సంతోషిస్తున్నారు మరియు ధైర్యవంతులైన పిల్లలకి బాబా సహాయం కూడా చేస్తారు. ఇప్పుడు ఈ అద్భుతం చూపించండి - ప్రతీ బిడ్డ నిర్విఘ్నంగా అయ్యి బాబా సమానంగా అవ్వాలి. లక్ష్యం అయితే అందరికీ ఉంది కానీ మధ్యమధ్యలో ఏదొక విఘ్నం కొంచెం బలహీనం చేసేస్తుంది కూడా. ఇప్పుడు బాబా కోరుకునేది ఇదే - ప్రతీ ఒక్కరు లక్ష్యం పెట్టుకుని స్వయాన్ని నిర్విఘ్నంగా, మనసా, వాచా, సంబంధ సంప్రదింపుల్లో నిర్విఘ్నంగా సదా బాబా సమానంగా అయ్యి ఇతరులలో కూడా ఉత్సాహ ఉల్లాసాలను తీసుకువచ్చి వారికి సహయోగులై వారిని కూడా నిర్విఘ్నంగా తయారుచేయాలి. ప్రతీ ఒక్కరు తమ సేవాకేంద్రాన్ని నిర్విఘ్నంగా తయారు చేసుకుని అందరి ఆశీర్వాదాలు తీస్కోవాలి. ప్రతీ ఒక్క సేవాకేంద్రం లేదా ప్రతీ ఒక్కరు ఎక్కడ ఉన్నా కానీ, ఇంట్లో ఉన్నా కానీ, సెంటర్లో ఉన్నా కానీ ఈ ధృడ సంకల్పం చేయండి మరియు చేసి చూపించండి -నేను నిర్విఘ్నం మరియు నా తోటి వారిని కూడా నిర్విఘ్నంగా తయారుచేసే సేవ చేస్తాను. తక్కువలో తక్కువ ప్రతీ సెంటరుని మీ తోటి వారికి సహయోగులై నిర్విఘ్నంగా తయారుచేసే సేవలో సఫలులు అవ్వాలి. సేవాకేంద్రంలో ఉంటున్నా, ఎక్కడ ఉ


Created by Universal Document Converter

ంటున్నా కానీ స్వయాన్ని స్వయం నిర్విఘ్నంగా, సంకల్పమాత్రంగా కూడా వ్యర్థం సమాప్తి అయిపోవాలి ఈవిధంగా అవ్వాలి మరియు తయారు చేయాలి, ఇలా చేయగలరా?

ఈరోజు నుండి చూడండి, అందరు చేతులెత్తుతున్నారు, వెనుక ఉన్నవారు చేతులూపండి. మంచిది. ఈరోజు నుండి స్వయాన్ని నిర్విఘ్నంగా మరియు ఎక్కడ ఉంటున్నారో ఆ స్థానాన్ని, మీ తోటి వారిని నిర్విఘ్నంగా తయారుచేస్తాం అని ఇప్పటి నుండే ధృడ సంకల్పం చేస్తున్నారా? మీ తోటి వారిని కూడా తయారుచేయగలరా? దీనికి చేతులెత్తండి? ఆలోచించి ఆలోచించి ఎత్తుతున్నారు. మిమ్మల్ని విశ్వ పరివర్తకులుగా పిలుచుకుంటున్నారు అయితే విశ్వ పరివర్తనకి ముందు ఎక్కడ ఉంటున్నారో ఆ స్థానాన్ని నిర్విఘ్నంగా తయారు చేస్తారు కదా! లక్ష్యం పెట్టుకోండి, సంకల్పంలో సఫలత ఉంది. ఎలాగైతే స్వయాన్ని నిర్విఘ్నంగా చేసుకున్నారో అలాగే తోటివారిని, వాయుమండలాన్ని కూడా తయారుచేస్తాను అని, అప్పుడే మీ రాజ్యం వస్తుంది కదా! కనుక ఇప్పుడే ఈరోజే రాజ్య స్థాపన చేయాలి కదా, రాజ్యంలో అయితే అందరు ఉంటారు కదా. కనుక సంకల్పం చేయండి, తోటివారిని కూడా, ఎంత వీలైతే అంత సహాయం తీస్కోండి. సహాయం తీసుకుని కూడా తయారు చేయాలి. ఈ సంకల్పం చేయగలరా? చేయగలరా చేతులెత్తండి. చేతులైతే అందరు ఎత్తుతున్నారు. చాలా మంచిది. మంచిది. ధైర్యం ఉంది. ఎలా ఉన్నా కానీ మీ వాయుమండలం ఎంత శక్తిశాలిగా ఉండాలంటే ఎక్కడి వరకు మీ వాయుమండలం ఉంటుందో అక్కడి వరకు ప్రతీ ఒక్కరు నిర్విఘ్నంగా ఉండాలి. ఇలా చేయగలరా? చేయగలరా? చేయగలం అనేవారు చేతులెత్తండి. వెనుక ఉన్నవారు చేతులెత్తుతున్నారు, శుభాకాంక్షలు. మంచిది, సంకల్పమైతే చేశారు కదా, చేయాలి. ఎందుకు? మీతో పాటు ఉండేవారిని లేదా సంప్రదింపుల్లో ఉన్నవారిని మీ సహయోగులుగా చేస్కోవాలి కదా! నెంబరువారీగా తయారవుతారు అనేది బాబాకి కూడా తెలుసు కానీ తేడా అయితే కనిపించాలి కదా! కనుక ఈరోజు నుండి విశేష సంకల్పాన్ని ఉత్పన్నం చేయండి – మీ సంబంధంలో, మీ సమీపంలోని వారిని నిర్విఘ్నంగా తయారుచేయాలి. తయారుచేయగలరా? తయారుచేయగలరా? తయారుచేస్తారా? మొదటి వరుసలోని వారు ఎత్తటం లేదు. మీ రాజ్యాన్ని అయితే తీసుకురావాలి కదా! అయితే మరి రాజ్యంలోకి మీ తోటివారిని తీసుకురావాలి కదా, వారిని వదిలేస్తారా ఏమిటి? కనుక ఒకరికొకరు సహయోగాన్ని ఇచ్చుకుని లక్ష్యం పెట్టుకుంటే ధైర్యం మీది సహాయం బాబాది అవుతుంది. ఇలా జరుగుతుందా? చేయగలరా, చేతులెత్తండి. చేయి అయితే అందరు మంచిగా ఎత్తుతారు. చేయి ఎత్తి బాప్‌దాదాని సంతోషం చేసేస్తారు.

అయితే బాప్‌దాదా సమయాన్ని ఇస్తున్నారు, మీ సంబంధంలోకి వచ్చేవారిని మీ సమానంగా తయారుచేయండి. నలువైపుల ఉన్న బ్రాహ్మణులు సదా నిర్విఘ్నంగా ఉండాలి, ఇది చేయగలరా లేక కష్టమా? చేయగలం అనేవారు చేతులెత్తండి. మంచిది. మొదటి వరుసలోని వారు చెప్పండి చేయగలరా? తర్వాత సీజన్ వరకు సమయం ఇవ్వాలా లేక ఇప్పుడే చేసేస్తారా? ఇప్పుడే చేయగలరా? మీ తోటి వారిని మీ సమానంగా తయారుచేయాలి. నెంబరువారీగా ఉంటారు కానీ ఎవరూ కూడా విఘ్న రూపంగా కాకూడదు, ఇంత వరకైనా చేయండి. ఇది చేయగలరా? విఘ్న రూపంగా కాకూడదు. మొదటి వరుసలోని వారు. చేయగలరా? ముందు
ఉన్నవారు? మంచిది. ధైర్యం బావుంది. అయితే తర్వాత సీజన్‌లో వచ్చేటప్పటికి ఈ శుభవార్త వింటాను. మేము పురుషార్థం చేసి కొంచెం శ్రమించవలసి కూడా ఉంటుంది కానీ మా తోటి


Created by Universal Document Converter

వారిని, చుట్టుప్రక్కల వారిని నిర్విఘ్నంగా తయారుచేస్తాం అనేవారు చేతులెత్తండి. చేతులైతే చాలా బాగా ఎత్తుతున్నారు, శభాష్! శభాష్!! ఇప్పటి నుండి బాప్‌దాదా ప్రతీ నెల ఫలితం చూస్తారు. తక్కువలో తక్కువ మీ సమీపంలోని మీ తోటివారిని మీ సమానంగా తయారుచేయాలి కదా! తయారుచేయగలరా? తయారు చేయగలరా? మంచిది, దీంట్లో చేతులెత్తండి. చేతులైతే అందరు ఎత్తుతున్నారు. బాప్‌దాదా మీకు అనగా ఇలా సహయోగులను తయారుచేసేవారికి శుభాకాంక్షలు ఇస్తున్నారు. మరలా వచ్చినప్పుడు ఫలితం చూస్తాను అయ్యిందా అని. అవుతుందా? చేయగలరా? మొదటి వరుస వారు ఎత్తటం లేదు. ఎందుకంటే అందరు నిమిత్తులు కదా, నిమిత్తులు ధ్యాస పెట్టవలసి ఉంటుంది కదా! మంచిది, ధైర్యం మీది సహాయం బాబాది.

అయితే ఇప్పుడు బాబాకి చేసి చూపిస్తారా? బాప్‌దాదా చూస్తారు. ఎవరైతే ప్రత్యక్షంగా తమ తోటి సహయోగులను తయారుచేస్తారో వారికి బాప్‌దాదా బహుమతి ఇస్తారు. మీరు చెప్తే కొంచెం పరిశీలన కూడా చేయిస్తారు. దీని కోసం తయారేనా? మొదటి వరుస వారు. మంచిది. ధైర్యం ఉన్నవారికి బాప్‌దాదా సహాయం ఉంది మరియు ఉంటూనే ఉంటుంది. మంచిది.

ఈరోజు ప్రేమికుల రోజు, ప్రేమలో అన్నీ సహజంగా అనిపిస్తాయి. ఎలాగైతే మీరందరు ధైర్యం పెట్టుకున్నారో అలాగే బాబా కూడా మీకు సహాయం చేస్తారు. మీ తోటివారు కూడా సహాయం చేస్తారు అప్పుడు ప్రత్యక్షంగా కనిపిస్తుంది. పరివర్తన అయితే అవ్వవలసిందే కదా! చిన్న పెద్ద విషయాలు ఏవైతే ఉన్నాయో వాటిని మీరే పరివర్తన చేయండి. చెప్పవలసిన అవసరం లేదు కదా, తెలివైనవారు కదా, ఏమి చేయాలో ఏమి చేయకూడదో తెలుసు. కనుక ఏది చేయకూడదో అది చేయకూడదు అంతే.

విశ్వ పరివర్తకులుగా అయ్యేటందుకు ప్రతీ ఒక్కరు నిర్విఘ్నంగా అవ్వాలి మరియు మీ తోటి వారిని తయారుచేయాలి. బాప్‌దాదా ఇప్పుడు ఇదే కోరుకుంటున్నారు, ఎందుకంటే మీరు విశ్వ పరివర్తకులు కనుక ఒకరిద్దరు మీ సహయోగులను మార్చటం ఏమంత కష్టం! ప్రతీ ఒక్కరు ధ్యాస పెట్టుకోండి మేము మా వాయుమండలాన్ని మరియు సహయోగులను నిర్విఘ్నంగా తయారు చేయవలసిందే. విశ్వాన్ని తయారుచేసేవారు మీరు, బాప్‌దాదా అయితే చిన్న పని ఇస్తున్నారు మీకు అంతే. సంకల్పం చేసేవారు చేతులెత్తండి. సంకల్పం చేసేవారు (అందరు చేతులెత్తారు) చేతులెత్తి సంతోషం అయితే చేశారు. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మరలా వచ్చేటప్పటికి శుభవార్త వింటాను కదా! వింటామా, వింటామా? దీనికి చేతులెత్తండి. మీ సమీప సహయోగులను నిర్విఘ్నంగా తయారుచేయండి, చిన్న పని చెప్తున్నాను అంతే, అన్నింటినీ చెప్పటం లేదు. మంచిది.

బాప్‌దాదాకి మజా వస్తుంది, పిల్లలు ధైర్యం పెట్టుకుంటే బాప్‌దాదాకి చాలా సంతోషమవుతుంది. ధైర్యవంతులైన పిల్లలకు తండ్రి సహాయం చేస్తారు. సాతీలు కదా! అయితే తర్వాత సారి ఏమి ఫలితం చూస్తాను? మీతో పాటు ఉండేవారు, మీకు సమీపంగా ఉండేవారిలో పరివర్తన చూడాలి. సరేనా? ఇది చేస్తారు కదా? మీ తోటివారిని మీ సమానంగా తయారుచేస్తారు కదా! దీంట్లో చేతులెత్తండి. చేతులెత్తటంలో చాలా బాగా ఉన్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, చేయి ఎత్తే ధైర్యమైనా పెట్టుకున్నారు కదా! చేయటంలో ఒకరికొకరు సహకరించుకోండి. అందరు సంతోషమేనా? సంతోషంగా ఉన్నవారు చేయి ఎత్తండి. సంతోషాన్ని ఎప్పుడూ పోగొట్టుకోవటం

Created by Universal Document Converter

లేదు కదా, సదా సంతోషం. సదా సంతోషమేనా? వెనుక ఉన్నవారు సదా సంతోషమేనా? చేతులు పెద్దగా ఎత్తండి. మంచిది. సదా సంతోషంగా ఉండాలి మరియు సదా సంతోషం చేయాలి. అంగీకారమేనా? సంతోషంగా చేయాలి కూడా ఎందుకంటే మీ రాజ్యం స్థాపన అవ్వాలి. చేయాలంటే మీ తోటి వారి సహయోగాన్ని కూడా తీసుకోవాలి కదా! మంచిది.

**శివ అవతరణకు వ్యర్థాన్ని సమాప్తి చేసే విశేష బహుమతి బాబాకు ఇవ్వండి. విశేష ధ్యాస పెట్టుకుని ఒక నెల నిర్విఘ్న స్థితి యొక్క అనుభూతి చేసుకోండి.... 27-2-14**

ఈరోజు గారాభ పిల్లలందరికీ శివ అవతరణ, శివజయంతి యొక్క శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభా కాంక్షలు. ఈరోజు బాప్‌దాదా చూసారు, ఉదయం నుంచి అందరి మనస్సులో పరమాత్మ అవతరణ యొక్క స్మృతి చిహ్నా రోజు యొక్క చాలా చాలా సంతోషం ఉంది. ఎందుకంటే బాబా అవతరణతో పాటు పిల్లలైన మీయొక్క దివ్య జన్మ కూడా జరిగింది. కనుక పిల్లలు బాబాకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. మరియు బాప్‌దాదా మీ ఒక్కొక్కరికి మీ దివ్య జన్మ యొక్క లక్షరెట్లు శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రతి ఒక్కరి మనస్సులో జన్మ తీసుకున్నప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం సంగమయుగం స్మృతులన్నీ మనస్సులో నిండి ఉన్నాయి. ఈ రోజు అందరి బుద్ధిలో శివ అవతరణ యొక్క సంతోషం ఉంది. మరియు బాబాకి కూడా పిల్లల దివ్య జన్మయొక్క సంతోషం చాలా చాలా ఉంది. ఓహో! గారాభ మధురాతి మధురమైన పిల్లలూ ఓహో!! ఎందుకంటే బాబాతో పాటు పిల్లలైన మీ యొక్క అలౌకిక పూజ్యనీయ దివ్యజన్మ ఇది. ఈ సంగమయుగంలో బాబాతో పాటు అవతరించారు అంటే కొత్త జన్మ తీసుకుని విశ్వకళ్యాణం అనే కర్తవ్యానికి నిమిత్తం అయ్యారు. బాబాతో పాటు పిల్లలైన మీరు కూడా ప్రతి కర్తవ్యంలో సహాయకారులు. ఈ విశ్వాన్ని పరివర్తన చేయాల్సిందేనని అందరికీ ఉత్సాహ, ఉల్లాసాలున్నాయి కదా? మనస్సులో
ఉల్లాసం ఉంది కదా? ఉల్లాసం ఉన్నవారు చేయి ఎత్తండి. మంచిది.

బాప్‌దాదా కూడా చూశారు. ఎక్కువమంది పిల్లల్లో తమ రాజ్యం రాబోతుందని చాలా సంతోషం ఉంది. ఎందుకంటే మా రాజ్యం వచ్చేసినట్టే అని తెలుసు. ఈ శివరాత్రి పిల్లలందరికీ బాబా అవతరణ యొక్క సంతోషాన్ని ఇప్పిస్తుంది. కనుక ఈ రోజు అందరి మనస్సులో శివబాబా యొక్క స్మృతి నిండి ఉంది. మా తండ్రి వచ్చేసారు, మా రాజ్యం వచ్చేసింది. బాప్‌దాదా కూడా పిల్లల యొక్క ఉత్సాహ ఉల్లాసాలను చూసి ఓహో పిల్లలు! ఓహో!! అని పిల్లల పాట పాడుకుంటున్నారు. బాబా చూసారు, విశేషంగా సేవలో నిమగ్నమైన పిల్లలు రాత్రి పగలు మనస్సులో సంతోషంతో పాడుకుంటున్నారు. మా రాజ్యం ఇక వచ్చేసినట్లే అని. ఇప్పుడు ఆ రాజ్యంలోకి వెళ్లేటందుకు తయారీ ఏమిటో తెలుసు కదా.

ఈ రోజు శివరాత్రి కనుక ప్రతి ఒక్కరు మీ మనస్సు యొక్క చార్ట్ చూసుకోండి – మీ రాజ్యంలోకి వెళ్లేటందుకు మీలో సంపూర్ణత ఎంత వరకు తీసుకువచ్చారు? ఎందుకంటే సంపూర్ణ


Created by Universal Document Converter

రాజ్యంలోకి వెళ్ళాలి మీరు, అక్కడ దు:ఖం యొక్క నామరూపాలుండవు, కావున ఇప్పటి నుంచే మీ మనస్సులో నిర్విఘ్నంగా ఉండే సంస్కారాన్ని చూస్తున్నారా? విఘ్నం వచ్చే ముందుగానే నిర్విఘ్న స్థితి యొక్క అనుభవం అవుతుందా? ఇప్పుడు బాప్‌దాదా పిల్లల్లో విఘ్న వినాశక స్థితి యొక్క విశేషత చూస్తున్నారు కూడా మరియు చూడాలనుకుంటున్నారు కూడా. బాబా యొక్క నిర్విఘ్న సాతీగా అయ్యి బాబా వెంట వెళ్ళే పక్కా సంస్కారం కొంతమంది పిల్లలకు ఉంది. ధ్యాస ఉంది, అటెన్షన్ (ధ్యాస) అంటే నో టెన్షన్ (ఆందోళన రహితం). ఈ విషయంపై మంచిగా ధ్యాస ఉంది. ఎందుకంటే ఇప్పుడు నిమిత్తంగా అయిన మీరు నిర్విఘ్న స్థితి యొక్క అనుభవీగా అయితేనే మీ నిర్విఘ్నత యొక్క తరంగాలు పురుషార్థి పిల్లలకు చేరుతాయి.

ఈ రోజు బాప్‌దాదా చూస్తున్నారు నిర్విఘ్న స్థితిలో ఎంత సమయం ఉంటున్నారు. కొంతమంది పిల్లల యొక్క ఫలితం బాగుంది. ధ్యాస పెడుతున్నారు చూశాను. ఆ పిల్లలకు బాప్‌దాదా ఈ రోజు శివఅవతరణ దినోత్సవ స్మృతి చిహ్నం యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. అంతే కాదు ఈ రోజు ఇటువంటి నిర్విఘ్న స్థితిని లక్ష్యం పెట్టుకునే వారికి కూడా బాప్‌దాదా శివఅవతరణ దినోత్సవ శుభాకాంక్షలు ఇస్తున్నారు మరియు మనోభిరాముడు, మనస్సు యొక్క ప్రేమను ఇస్తున్నారు. ఓహో పిల్లలు ఓహో అని మనస్సులో పాడుకుంటున్నారు. అటెన్షన్ పెట్టడం అంటే మనస్సులో ఆందోళన లేకపోవడం. దానినే అ టెన్షన్ అని ఇప్పుడు అంటారు. అంటే ఆందోళన లేదు. ఈ రోజు బాప్‌దాదా పరిశీలిస్తున్నారు. అటెన్షన్ పెట్టే పిల్లలు కూడా ఉన్నారు కానీ సదా అటెన్షన్‌లో ఉండే వారు ఎంత మంది ఉండాలని బాప్‌దాదా అనుకుంటున్నారో అంతకంటే తక్కువగా ఉన్నారు. కనుక ఈ అవతరణ దినోత్సవం రోజున బాబా ఇదే కోరుకుంటున్నారు – ప్రతి బిడ్డ తమ పురుషార్థం అనుసారంగా ఎవరికి వారే నోట్ చేసుకోవాలి. మీమీ అనుసారంగా ఏదో ఒక సమయాన్ని నిర్ణయించుకోవాలి. అంత సమయం నిర్విఘ్నంగా ఉన్నానా అని చూసుకోవాలి. ఎందుకంటే మున్ముందు నిర్విఘ్న స్థితిపై ధ్యాస పెట్టడం చాలా అవసరం అవుతుంది. అందువలన బాప్‌దాదా కోరుకున్నది ఏమిటంటే మొత్తం విశ్వంలోని నలువైపులా ఉన్న పిల్లలందరూ తమ తమ ధైర్యం అనుసారంగా నేను ఆత్మను ఇంత సమయం నిర్విఘ్నంగా ఉండగలను, లేదా ఉంటాను అని అటెన్షన్ పెట్టుకుని చూపించాలి. నిర్విఘ్నంగా ఉండడం సహజమా? లేక కష్టమా? ధ్యాస పెడితే సహజం అనే వారు చేయి ఎత్తండి. మంచిది. చేయి ఎత్తండి. శక్తి లేకపోతే చేయి ఎత్తకండి. బాప్‌దాదా ఒక నెల యొక్క ఫలితం చూడాలనుకుంటున్నారు. కేవలం ఒక నెల, ఎక్కువ సమయం చెప్పడం లేదు. ఒక నెల సంకల్పంలో కూడా నిర్విఘ్నంగా ఉండాలి. వ్యర్థ సంకల్పాలు ఉండకూడదు. స్టాప్ అనగానే ఆగిపోవాలి. ఇప్పుడు సంకల్పం పైన ధ్యాస పెట్టడం అవసరం. ప్రతి సంకల్పంలో నిర్విఘ్నంగా ఉన్నానా అని పరిశీలించుకోండి. వ్యర్థ సంకల్పం ఉండకూడదు. మీ సంకల్ప శక్తిపై ఇంత ధ్యాస ఉందా? సంకల్పం మీ శక్తి కదా. కనుక నిర్విఘ్నంగా ఉండే ప్లాన్ ఆలోచించండి. ఒక నెల పరిశీలించుకోండి. ఏదైతే ఆలోచించానో అది జరిగిందా? ఎందుకంటే మాయ కూడా వింటుంది. వాతావరణం యొక్క మాయ ఎంత ఉన్నా కాని ఆ వాతావరణం యొక్క ప్రభావం మనస్సులో శుభసంకల్పాలను నడిపించడంలో విఘ్న రూపం కాకూడదు. దీంట్లో సఫలత పొందాలి. కనుక 15 రోజులు పరిశీలించుకోండి. వ్యర్థ సంకల్పాలు కూడా ఉండ కూడదు. సదా మనస్సులో బాబా నిండి ఉన్నారా? అని చూసుకోండి.కొంత సమయం


Created by Universal Document Converter

అంటే సంకల్పం యొక్క పురుషార్థంపై ధ్యాస పెట్టండి. వాచా మరియు కర్మ రెండూ స్థూలమైనవి. కానీ సంకల్పం కూడా వ్యర్థంగా ఉండకూడదు. ఒక్కొక్క సంకల్పాన్ని పరిశీలించుకోవడం అవసరం. వాచా కర్మణాలను కూడా పరిశీలించుకోవాలి. కాని మనసా శక్తి శక్తిశాలీగా ఉండడం ద్వారా వాచా, కర్మల్లో మార్పు వస్తుంది. కనుక బాప్‌దాదా ఈ రోజు మనసా సంకల్పంపై టెన్షన్ ఇప్పిస్తున్నారు. ఎవరైతే నిమిత్త మహారథీలు ఉన్నారోవారు ఇప్పుడు మనసా శక్తిపై అటెన్షన్ పెట్టండి. అప్పుడు వాణీ మరియు కర్మ రెండు స్వతహాగానే సరైపోతాయి. కనుక బాప్‌దాదా ఈ రోజు మనసా సంకల్పం కోసం సూచన ఇస్తున్నారు. ఎందుకంటే అవసరం లేని వ్యర్థ సంకల్పాలు చాలా సమయాన్ని పోగొడుతున్నాయి. ఆ సమయాన్ని పొదుపు చేసుకోవాలి? చేయగలరా? చేయగలిగే వారు చేయి ఎత్తండి. మంచిది. ఉత్సాహ ఉల్లాసాలున్నవారు చాలా మంది ఉన్నారు. శహబాష్ ఇప్పుడు ఈ ఉత్సాహ, ఉల్లాసాలు కర్మలోకి తీసుకురండి. దీంట్లో కూడా పాస్ అయిపోతారు. ఎందుకంటే బాబాను తోడు పెట్టుకుంటారు కదా. బాబా తోడుంటే స్వతహాగానే వ్యర్థం సమాప్తి అయిపోతుంది.

కనుక ఈ రోజు బాప్‌దాదా వ్యర్థ సంకల్పాలపైన ధ్యాస ఇప్పిస్తున్నారు. ఎందుకంటే వీటిలో చాలా సమయం వ్యర్థంగా వెళ్తుంది. సమయాన్ని తీవ్ర పురుషార్థం కోసం ఉపయోగించాలి. కనుక ఈ రోజు బాప్‌దాదా వ్యర్థంపై ధ్యాస ఇప్పిస్తున్నారు. ఎందుకంటే పిల్లలు అంటున్నారు. చెడు సంకల్పాలు అయితే రావడం లేదు కానీ చిన్నచిన్న వ్యర్థ సంకల్పాలు వస్తున్నాయి అని. అవికూడా అప్పుడప్పుడు సమయానికి మిమ్మల్ని మోసగిస్తాయి. అందువలన వ్యర్థాన్ని తగ్గించండి. మనసా, వాచా మరియు కర్మణా, సంబంధ, సంప్రదింపులు అన్నింటిలో పరిశీలించుకోండి - వ్యర్థం ఎంత ఉంది? సమర్థం ఎంత ఉంది? ఎందుకంటే ఈ శివరాత్రికి బాబాకు ఏదో ఒక బహుమతి ఇస్తారు కదా? ఇస్తారా? చేయి ఎత్తండి. అయితే బాప్‌దాదా ఇదే బహుమతి కావాలనుకుంటున్నారు. - వ్యర్థాన్ని సమాప్తి చేయండి, ధ్యాస పెట్టండి. చెడుపైన అయితే ధ్యాస ఉంది, కాని వ్యర్థంపై కూడా ధ్యాస పెట్టాలి. ఎందుకంటే వ్యర్థసంకల్పాల్లో సమయం చాలా వ్యర్థం అయిపోతుంది. కనుక ఈ రోజు శివజయంతి సందర్భంగా వ్యర్థంపై ధ్యాస పెట్టే హోంవర్క్ బాప్‌దాదా ఇస్తున్నారు. ఇష్టమే కదా? ఇష్టమేనా? చేయి ఎత్తండి. ఇష్టం అయితే అందరూ పాస్ అయిపోతారు. ఇష్టమైనది మనస్సుతో చేస్తారు. కనుక శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. శ్రమ అనిపించడం లేదు కదా. అరే.. ధ్యాసపెడితే శ్రమ తగ్గిపోతుంది. చేసి చూడండి. అందరూ పాస్ అవుతారా? ఒక నెల తరువాత ఫలితం అడుగుతాను. బాప్‌దాదా ఓహో పిల్లలు ఓహో అంటారు. లక్ష్యంతో లక్షణాలు సహజంగా స్వతహాగా వచ్చేస్తాయి. మంచిది.

ఒక్కొక్క బిడ్డకు బాప్‌దాదా తీవ్ర పురుషార్థం యొక్క బహుమతి ఇస్తారు. ఇష్టమే కదా? మంచిది. ఈ రోజు శివరాత్రి కదా కనుక ఈ రోజు యొక్క విశేష శుభాకాంక్షలు మరియు మనస్పూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ రోజు బాప్‌దాదా చూశారు, డబల్ విదేశీయులు చాలా మంది ఉన్నారు. నిలుచోండి ఎంత మంది ఉన్నారో చూద్దాం. చూడండి ఓహో అన్నయ్యలు ఓహో బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ధ్యాస బాగుంది. బాప్‌దాదా మనస్సు యొక్క ఆశీర్వాదాలు ఇస్తున్నారు. భారతవాసీలకు కూడా. ఇది విదేశీయుల సీజన్ కదా కనుక చాలా చోట్ల నుంచి వచ్చారు. బాప్‌దాదా చూస్తున్నారు చాలా దేశాల నుంచి వచ్చారు. (80 దేశాల నుంచి 1200


Created by Universal Document Converter

మంది డబల్ విదేశీయులు వచ్చారు) అందరూ డబల్ సంతోషం కదా? అంటే తనువుతో, మనస్సుతో రెండింటితో. మంచిది. సేవపై కూడా ధ్యాస బాగుంది. సేవని ఎంత వృద్ధి చేయగలిగితే అంత వృద్ధి చేయండి. ఎందుకంటే అకస్మాత్తుగా ఏదైనా జరగవచ్చు. అందువలన సేవను పెంచండి. ఎందుకంటే మీ రాజ్యం రావాలి కదా. మీ రాజ్యంలో రాజ్యం చేస్తారు కదా. కనుక ఎంత వీలైతే అంతమంది ఆత్మలకు బాబా పరిచయాన్ని ఇస్తూ ఉండండి. తండ్రి వచ్చారు మరియు వెళ్ళి పోయారు పిల్లలైన మాకు తెలియలేదు అనకూడదు. అందువలన ఎంత వీలయితే అంత సందేశాన్ని తప్పకుండా ఇవ్వండి. తండ్రి వచ్చారు, మాకు చెప్పారు కానీ మేము నడవలేకపోయాం అని పశ్చాత్తాప పడతారు. అందువలన మీరు సందేశాన్నిచ్చే మీ పనిని పెంచుకుంటూ వెళ్ళండి. మేము దగ్గర్లోనే ఉంటున్నాము కానీ మాకు తెలియదు మేమందరం ఒకే వీధిలో ఉంటున్నాం కానీ మాకు తెలియదు అనే నింద ఎవరి నుంచి రాకూడదు. మంచిది. విదేశీయుల రిజల్టు కూడా బాగుంది. మధువనంతో ప్రేమ ఉంది. మీకు ఇంతకు ముందు కూడా చెప్పాను కదా, మీ సేవ తరువాత బాబా విశ్వసేవాధారిగా ప్రసిద్ధమయ్యారు. మీరు కూడా అక్కడ ఏ స్థానమైనా మిగిలిపోతే ఎంత వీలైతే అంత సందేశం లభించాలి మా తండ్రి వచ్చేశారని. వారు వచ్చినా రాకపోయినా అది వారిపైన ఉంది. కానీ మీవైపు నుంచి పరిచయం అయితే వారికి లభించాలి కదా? తరువాత పశ్చాత్తాపపడతారు కానీ ముందు తెలియాలి కదా? అయినా కానీ ఫలితం బాగుంది. చాలా బాగుంది. శ్రమించి ఎక్కడ నుంచో వచ్చారు. ఆ శ్రమకు ఫలితం మీకు లభిస్తుంది కూడా మరియు జమ అయింది కూడా. చాలా మంచిది. కూర్చోండి. డబల్ విదేశీయులకు టైటిల్ ఏమిటి? డబల్ విదేశీయులు ఎప్పుడూ మరచిపోరు మేము డబల్ విదేశీయులమని.

బాప్‌దాదా స్వహస్తాలతో శివధ్వజాన్ని ఎగురవేశారు (జెండా) అందరి మనస్సు ఒకే మాట అంటోంది. ఓహో శివజయంతి! ఓహో ఓహో!! శివబాబా ఓహో!!

**జీవితము యొక్క ప్రతి రోజు పవిత్రంగా (హోలీ) అయి పవిత్రత యొక్క తరంగాలను నలువైపులా వెదజల్లాలి. జరిగిపోయినదేదో జరిగిపోయినదిగా భావించి సఫలత యొక్క వరదానాన్ని స్వరూపంలోకి తీసుకురండి. 15-3-14**

పవిత్రమైన పిల్లలందరికీ హోలీ యొక్క శుభాకాంక్షలు. పవిత్ర పిల్లలైన మీ ఒక్కొక్కరు ఈరోజు బాప్‌దాదాతో పాటు హోలీ జరుపుకునేందుకు వచ్చారు. కనుక బాప్‌దాదా కూడా పవిత్ర పిల్లలందరికీ హోలీ యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రతి ఒక్కరు ఎంత ప్రియమైన వారో అది తండ్రికి మరియు పిల్లలకే తెలుసు. పరమపవిత్ర బాబా ప్రతి బిడ్డకు అతి స్నేహంతో హోలీ శుభాకాంక్షలు చెబుతున్నారు. పిల్లలందరూ పరమపవిత్ర తండ్రి యొక్క పవిత్ర పిల్లలు. ఈ రోజు ప్రతి బిడ్డకు పవిత్రంగా అయ్యే మరియు పవిత్రంగా తయారు చేసే స్థితి గురించి తెలుసు. బాబా కూడా ఒక్కొక్క బిడ్డ మనసా, వాచా, కర్మణా, సంబంధ, సంప్రదింపుల్లో ఎంత వరకు పవిత్రంగా అయ్యారని చూస్తున్నారు. పవిత్రంగా అయ్యారు అది బాబాకు కూడా తెలుసు, మీకు కూడా

Created by Universal Document Converter

తెలుసు. ఎందుకంటే బాప్‌దాదాకు పవిత్రమైన పిల్లలు చాలా ప్రియమనిపిస్తారు. కనుక ఈరోజు ప్రతి బిడ్డ పవిత్రంగా అయ్యే శుభాకాంక్షలను స్వీకరించండి. ప్రతి బిడ్డ పవిత్రమైన వారే కానీ నెంబర్‌వారీ అయినా కానీ బాప్‌దాదా యొక్క ప్రేమకు అధికారులు. కనుక బాప్‌దాదా నలువైపులా ఉన్న పిల్లలకు దేశంలోని, విదేశంలోని ప్రతి బిడ్డకు చాలా మన:పూర్వకంగా, ప్రాణప్రదంగా దయతో లేదా ప్రేమతో పవిత్రంగా అయ్యే శుభాకాంక్షలు ఇస్తున్నారు. శుభాకాంక్షలు.. శు భాకాంక్షలు.. శుభాకాంక్షలు.

ఈ పండుగ రోజులను భక్తులు తయారు చేశారు. కానీ ప్రతి రోజుకి గొప్పతనం ఇచ్చారు. మీరు జరుపుకుంటారు. భక్తులు కూడా జరుపుకుంటారు. సాధారణ పిల్లలు కూడా జరుపుకుంటారు. కానీ ప్రతి బిడ్డ తమ తమ రూపాల్లో జరుపుకుంటారు. కానీ పిల్లలైతే అమృతవేళ నుంచి బాబాకు శుభాకాంక్షలు...శుభాకాంక్షలు అని చెబుతూనే ఉన్నారు. దేశం నుండి, విదేశం నుండి, గ్రామం నుండి, నలువైపుల నుండి ప్రతిబిడ్డ బాబాకు చాలా చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మరియు బాప్‌దాదా పిల్లల శుభాకాంక్షలకు జవాబుగా చాలా చాలా స్నేహాన్ని ఇస్తున్నారు.

ఈరోజు అమృతవేళ నలువైపుల నుంచి హోలీ శుభాకాంక్షలు.. హోలీ శుభాకాంక్షలు అని హోలీ యొక్క పాట బాబా విన్నారు. బాబా కూడా ఇప్పుడు సన్ముఖంగా ఎంతమంది ఉన్నా కానీ మీ ఒక్కొక్కరికి బాగా చివరి బిడ్డకు కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. శుభాకాంక్షలు.. శు భాకాంక్షలు.. శుభాకాంక్షలు. ఈ సమయంలో అందరి ముఖము బాబా స్నేహంలో లీనమై ఉ న్నట్టు కనిపిస్తుంది. బాప్‌దాదా నలువైపులా ఉన్న పిల్లలందరికీ నయనాల యొక్క దృష్టిని ఇస్తూ మిలనం జరుపుకుంటున్నారు. పిల్లలూ ప్రతి రోజు సదా ఇదే మిలనం యొక్క సంతోషంలో మరియు ఆనందంలో ముందుకు వెళ్తూ ఉండండి. ఈ రోజుకు హోలీ అనే పేరు ఎలాగైతే ఉంతో. జీవితంలోని ప్రతి రోజు హోలీగా అయ్యి అంటే పవిత్రంగా అయ్యి పవిత్రత యొక్క తరంగాలను నలువైపులా వెదజల్లుతూ ఉండండి.

ఒక విషయం గురించి బాప్‌దాదా సంతోషంగా ఉన్నారు. ఏం చూశారు. ప్రతి బిడ్డ బాప్‌దాదాకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. రకరకాల స్థానాల నుంచి శుభాకాంక్షలు వచ్చాయి. ఆ శుభాకాంక్షలతో జోలి నిండిపోయింది. ఈ శుభాకాంక్షలు సదా గుర్తుంటాయి. హోలీ శుభాకాంక్షలు. ఈరోజు బాప్‌దాదా నలువైపులా ఉన్న పిల్లలకు అమృతవేళ నుంచి మనస్సుతో శుభాకాంక్షలు ఇచ్చారు. ప్రతి ఒక్కరు ప్రతి సబ్జెక్టులో ముందుకు వెళ్తూ ఉండండి. బాప్‌దాదా ప్రతి బిడ్డకు తోడుగా ఉన్నారు. ఇప్పుడు ఈ రోజు సన్ముఖంగా వచ్చిన ప్రతి బిడ్డకు కూడా బాప్‌దాదా మనస్సు యొక్క ఆశీర్వాదాలతో పాటు శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు. శుభాకాంక్షలు.. శుభాకాంక్షలు. హోలీ, ఏ సెకను అయితే గడిచిపోయిందో ఆ సెకను కోసం ఏమంటారు? హో లీ, అంటే గడిచిపోయింది. ప్రతి బిడ్డ అమృతవేళ నుంచి మొదలుకుని తమ తమ సమయాలను అనుసరించి శుభాకాంక్షలయొక్క పాటలు మనస్సుతో పాడుతున్నారు. నోటితో పాడడం లేదు. మనస్సులో శు భాకాంక్షలు యొక్క పాటలు బాప్‌దాదా యొక్క చెవుల్లో వినిపిస్తున్నాయి. కనుక బాప్‌దాదా కూడా ప్రతి బిడ్డకు సన్ముఖంగా శుభాకాంక్షలకు జవాబు ఇస్తున్నారు. ప్రతి బిడ్డకు మనస్సు యొక్క ఆశీర్వాదాలతో పాటు మనస్సు యొక్క ప్రేమతో పాటు శుభాకాంక్షలు..శుభాకాంక్షలు.. శు భాకాంక్షలు.

Created by Universal Document Converter

ఈరోజు నుంచి రోజూ అమృతవేళ మీ పురుషార్థం అనుసారంగా బాబా యొక్క ఆశీర్వాదాలు స్వీకరించండి. బాబా ఆశీర్వాదాలు ఏమిటి? బాప్‌దాదా ప్రతి బిడ్డను తీవ్ర పురుషార్థీ రూపంలో చూడాలనుకుంటున్నారు. ఏ విషయాలు వచ్చినా, విషయాల పని రావడం కానీ పిల్లలైన మీ పని బాబా యొక్క మనస్సు నుంచి ఆశీర్వాదాలు తీసుకోవడం. రోజూ అమృతవేళ స్వయం కోసం బాబా ఆశీర్వాదాలు స్వీకరించండి. రోజంతా అనుభవం చేసుకోండి - బాప్‌దాదా మా రక్షకుడై మాకు తోడుగా ఉన్నారు. బాబా తోడుగా ఉండడం అంటే అర్థమేమిటి? అమృతవేళ ఏదైతే మురళి వింటారో దానిలో ప్రియస్మృతులతో పాటు ఆశీర్వాదాలు కూడా ఉంటాయి. రోజూ ఆ ఆశీర్వాదాలను తీసుకుంటూ ఎగురుతూ ఉండండి మరియు ఎగిరింప చేయండి. కనుక హోలీ జరుపుకోవడం అంటే జరిగిపోయిన దానిని మరియు వర్తమానాన్ని సదా సఫలతా స్వరూపంగా తయారు చేసుకోవాలి. సఫలతా స్వరూపులు. సఫలత మా జన్మ యొక్క వరదానం. ఆ స్మృతిని రోజూ గుర్తు చేసుకోండి. బాప్‌దాదా యొక్క వరదానం- ప్రతి బిడ్డకు సఫలత తోడుగా ఉంది. ఎందుకంటే బాప్‌దాదా తోడుగా ఉంటే సఫలత సదా తోడుగా ఉన్నట్లే. కేవలం దానిని ప్రత్యక్షంలోకి తీసుకురావడం అంతే. మీరే సఫలతా స్వరూపులు మీ స్వరూపమే సఫలత. కనుక ఈ రోజు ఈ వరదానాన్ని స్మృతిలో ఉంచుకోండి- సఫలత మా జన్మసిద్ధ అధికారం. ఈ స్మృతి అసఫలతను కూడా సఫలంగా తయారుచేస్తుంది. కనుక ఈ రోజు నేను సదా సఫలతా స్వరూపాన్ని ఈ రోజు బాప్‌దాదా యొక్క వరదానం సఫలత నా జన్మసిద్ధ అధికారం అనేది సదా స్మృతిలో ఉంచుకోండి.

ఈ రోజు హోలీ అంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది. హోలీ అంటే జరిగిపోయింది. కనుక ఏదైనా చేస్తే దానిని ఈ రోజు జరిగిపోయిందేదో జరిగిపోయినదిగా భావించి ఇక ముందు కోసం సఫలత నా జన్మసిద్ధ అధికారం అని అనుకోండి. రోజూ అమృతవేళ ఈ వరదానాన్ని స్మృతిలో ఉంచుకుని పరిశీలించుకోవాలి మరియు రోజంతా సఫలతా స్వరూపంగా అవ్వాలి. ఇప్పుడైతే చాలా జ్ఞాన సాగరులుగా అయ్యారు. ప్రపంచానికి సందేశాన్ని ఇస్తున్నారు. బాప్‌దాదా కూడా ప్రతి బిడ్డకు వరదానం ఇస్తున్నారు - సఫలత మీ యొక్క జన్మసిద్ధ అధికారం. కనుక మరియు రోజంతా సఫలత నా జన్మసిద్ధ అధికారం అనే స్మృతిలో ఉంచుకోండి. ప్రత్యక్షంగా ఏదైనా విషయం వస్తే సఫలత యొక్క వరదానాన్ని గుర్తు చేసుకోండి మరియు ప్రత్యక్షంలోకి తీసుకురండి.

ఈ రోజు హోలీ. ఈ రోజు యొక్క విశేష వరదానం - బాబా సమానంగా, బ్రహ్మాబాబా సమానంగా సంపన్నంగా తయారవ్వాల్సిందే. ఫాలో ఫాదర్. ఎందుకంటే బ్రహ్మాబాబా సాకార రూపంలో ఉండేవారు. ఇప్పుడు కూడా సహాయ కారిగా ఉన్నారు. అందువలన బ్రహ్మాబాబాను అనుసరించండి. సఫలత నా జన్మసిద్ధ అధికారం. అధికారియే కదా? అధికారులేనా? చేయి ఎత్తండి. ఎక్కడ సఫలత యొక్క అధికారం ఉంటుందో అక్కడ మాయ గొప్పదేమీ కాదు. మాయ యొక్క ఆటను చూ స్తూ ఉండండి. మాయ యొక్క పని రావడం, మీ పని ఏమిటి? విజయం సాధించడం. సఫలత యొక్క విజయీ రత్నాన్ని నేను అని సదా గుర్తుంచుకోండి. చేయగలరు కదా? చేయగలరా? సఫలత యొక్క అధికారులు కదా?

ఈ రోజు యొక్క చాలా చాలా చాలా శుభాకాంక్షలు. అందరూ బాగున్నారు కదా? చేయి

Created by Universal Document Converter

ఎత్తండి. బాగా ఎత్తండి. చాలా మంచిగా అనిపిస్తుంది. బాప్‌దాదా కూడా చాలా చాలా శుభాకాంక్షల యొక్క పళ్ళాలను నింపి ఇస్తున్నారు. ఏది ఏమైనా కాని బాబా ఇచ్చిన బహుమతులను వదలకూడదు. గుర్తుంచుకోండి. మంచిది.

నలువైపుల ఉన్న దేశ విదేశాల్లో ఉన్న పిల్లలకు శుభాకాంక్షలు..శుభాకాంక్షలు.. శుభాకాంక్షలు..

**ఎలాంటి వాయుమండలాన్ని అయినా చూస్తూ బాబా యొక్క స్నేహం మరియు సహయోగంతో**
**ముందుకి వెళ్తూ ఉండండి, ప్రతీ ఒక్కరిలో విశేషతను చూడండి, స్వయం కూడా తీవ్ర పురుషార్థం**
**యొక్క ఉత్సాహ ఉల్లాసాలలో ఉండండి మరియు మీ తోటి వారికి కూడా ఉత్సాహ ఉల్లాసాలను**
**ఇస్తూ ఉండండి ......30-3-14**

ఈరోజు బాప్‌దాదా ప్రతీ బిడ్డకి బాప్‌దాదా పట్ల మనస్సులో ఎంత ప్రేమ ఉందో ఆ ప్రేమ అంతా పిల్లల ముఖంలో చూస్తున్నారు. పిల్లలకి బాప్‌దాదాతో ఎంత ప్రేమ ఉందో దానికంటే ఎక్కువగా ప్రతీ బిడ్డ పట్ల బాప్‌దాదా మనస్సులో ప్రేమ ఉంది. ఈ మనస్సు యొక్క ప్రేమ పిల్లలందరినీ శక్తిననుసరించి నడిపిస్తూ ఉంది. బాప్‌దాదా చూస్తున్నారు, ప్రతీ బిడ్డకి బాబాతో, బాప్ దాదా ఇద్దరితో మనస్సులో చాలా చాలా ప్రేమ ఉంది. బాప్‌దాదాకి కూడా ప్రతీ బిడ్డ పట్ల ప్రేమ ఉంది. ప్రతీ ఒక్కరి మనస్సులో బాబా యొక్క ప్రియస్మృతులు నిండి ఉన్నాయి. ఈ అలౌకిక ప్రేమ ప్రతీ ఒక్కరినీ నడిపిస్తుంది. ఎక్కడ ఎంతమంది పిల్లలు ఉన్నా కానీ బాప్‌దాదా యొక్క మనస్పూర్వక ప్రేమ పిల్లలను నడిపిస్తూ ఉంది. ప్రతీ బిడ్డ బాప్‌దాదా యొక్క ప్రేమలో, పరివారం యొక్క ప్రేమలో నెంబరువారీగా నడుస్తున్నారు. ఈ అలౌకిక ప్రేమ కల్పమంతటిలో ఇప్పుడే సంగమయుగంలోనే అనుభవం చేసుకుంటారు. బాప్‌దాదా కూడా ప్రతీ బిడ్డ యొక్క మనస్పూర్వక ప్రేమను చూసి ప్రతీ బిడ్డని మనస్పూర్వకంగా ఆశీర్వదిస్తున్నారు. పిల్లలూ! సదా మనోభిరాముని యొక్క మనస్పూర్వక ప్రేమను తీసుకుంటూ ముందుకి వెళ్తూ ఉండండి! బాప్‌దాదా యొక్క మనస్పూర్వక ప్రేమ, పరివారం యొక్క మనస్పూర్వక ప్రేమ ప్రతీ ఆత్మని నడిపిస్తుంది మరియు నడిపిస్తూ ఉంటుంది. ప్రతీ బిడ్డ కూడా మహావీరులై ముందుకి వెళ్ళాలని బాప్‌దాదా ఆశీర్వదిస్తున్నారు. ఎప్పుడూ కూడా అలసిపోకండి, భయపడకండి. బాబాకి ప్రతీ బిడ్డ అతి ప్రియమైనవారు. ఈ ప్రేమయే ముందుకి నడిపిస్తుంది మరియు ముందుకి నడిపిస్తూ ఉంటుంది కూడా. ఇటువంటి ప్రభు ప్రేమ, మనస్పూర్వక ప్రేమ ప్రతీ ఒక్కరు నెంబరువారీగా అనుభవం చేసుకుని నడుస్తున్నారు. బాబా సమానంగా అవ్వవలసిందే అని ప్రతీ బిడ్డ మనస్సులో ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి కానీ నెంబరువారీ. అందరికీ ఉల్లాసం ఉంది కదా! బాబా సమానంగా అవ్వాలి కదా! తయారవుతున్నారు మరియు తయారవుతారు కూడా. చేతులెత్తండి. బాబాకి కూడా మనస్పూర్వక ప్రేమ ఉంది.

Created by Universal Document Converter

అందువలనే ఓహో పిల్లలూ! ఓహో!! అని సదా పిల్లల పాటలు పాడుతూ ఉంటారు. ముందుకి వెళు తున్నారు మరియు వెళ్తూ ఉండండి. చూడండి, విశ్వమంతటిలో బాబాతో తండ్రి సంబంధాన్ని అనుభవం చేసుకునేవారు ఎంత మంది ఉన్నారు మరియు ఎవరు ఉన్నారు! మీరందరు ప్రత్యక్ష రుజువు. మనస్ఫూర్వక ప్రేమ ఉంది మరియు ప్రేమ పూర్వక పాలనతో ముమ్ముందుకి వెళ్తూ ఉన్నారు. అందరు ప్రేమ యొక్క పాలనతోనే ముందుకి వెళ్తున్నారా లేక మధ్యలో ఏదైనా విఘ్నం వస్తుందా? వచ్చి ఆగిపోవటం లేదు కదా? బాప్‌దాదా చూశారు, ముందుకి వెళ్ళాలి అనే సంకల్పం పిల్లలలో ఎక్కువమందికి ఉంది, ఎంత చిన్న పెద్ద విఘ్నాలు వచ్చినా కానీ ఎక్కువమంది పిల్లలు బాబా ప్రేమ మరియు జ్ఞానం ఆధారంగా మంచిగా ముందుకి వెళ్తున్నారు మరియు వెళ్తానే ఉంటారు. బాప్‌దాదా పిల్లలైన మిమ్మల్ని చూసి ఒక విషయంలో చాలా సంతోషిస్తున్నారు, ఆ విషయం ఏమిటి? ఎన్ని సమస్యలు వచ్చినా కానీ నిర్భయంగా అయ్యి ఎక్కువమంది పిల్లలు ముందుకి వెళ్తున్నారు. బాప్‌దాదా పిల్లల యొక్క లక్ష్యం మరియు లక్షణాలను చూసి సంతోషిస్తున్నారు. అందువలన ఎప్పుడూ కూడా ఏ రకమైన వాయుమండలాన్ని చూసినా ఆ యొక్క ప్రభావంలో రాకుండా బాబా యొక్క స్నేహం మరియు సహయోగంతో ఎక్కువమంది ముందుకి వెళ్తున్నారు మరియు వెళ్తూ ఉండండి. ఒకరినొకరు చూసుకుంటూ విశేషతలను చూడండి, ఇతర విషయాలను చూడకండి. ముందుకి వెళ్ళవలసిందే, ముందుకి వెళ్ళాలి అనే లక్ష్యం అందరికీ ఉంది కదా! చెప్పండి! చేతులెత్తండి. ఒకరినొకరి బలహీన విషయాలను వింటూ కూడా వినకండి. స్వయాన్ని కూడా ముందుకి నడిపించుకోండి మరియు మీ తోటి వారిని కూడా ముందుకి నడిపిస్తూ ఉండండి. బాప్‌దాదా చూశారు, కొంతమంది పిల్లలు మంచిగా పురుషార్థం చేస్తున్నారు కానీ తీవ్ర పురుషార్థం యొక్క అలని స్వయంలో తీసుకువచ్చి ఇతరులను కూడా ఆ అలలోకి తీసుకురండి. ఉత్సాహ ఉల్లాసాలలోకి తీసుకురండి, సహయోగి అవ్వండి. పురుషార్థహీనం యొక్క వాయుమండలంలోకి రాకుండా వారిని కూడా ఉత్సాహ ఉల్లాసాలలోకి తీసుకురండి. బాప్‌దాదా చూస్తున్నారు, కొంతమంది పిల్లలకి మధ్యమధ్యలో పురుషార్థంలో అలసట అనుభవం అవుతుంది కానీ స్వ పురుషార్థం తీవ్రం చేసుకుని ఇతరులను కూడా పురుషార్థంలో ముందుకి తీసుకువెళ్ళండి. అందరు పురుషార్థంలో ఉత్సాహ ఉల్లాసాలతో ముందుకి వెళ్ళాలి మరియు తీసుకువెళ్ళాలి అటువంటి వాయుమండలాన్ని, దినచర్యని తయారుచేయండి ఎందుకంటే ఒకరికొకరు సహయోగులు కదా! అందరి పట్ల శుభ భావన కలిగి ముందుకి వెళ్ళండి. ఉత్సాహ ఉల్లాసాల యొక్క మీ అనుభవాన్ని వినిపించి ఒకరికొకరు సహయోగి అవ్వండి.

బాప్‌దాదా చూశారు, ఎక్కువమంది పురుషార్థంలో మంచిగా నడుస్తున్నారు కానీ తమ తోటి వారు పురుషార్థంలో ఢీలాగా ఉంటున్న కారణంగా కొద్దికొద్దిగా ఆ ప్రభావం పడిపోతుంది. దీనిపై ధ్యాస పెట్టండి. మేము మొదటి నెంబరులోకి లేదా ఎనిమిది నెంబర్లలో ఉండాల్సిందే అనుకోండి. అందరికీ ఉల్లాసం ఉంది, ఎనిమిది నెంబర్లలో ఉంటారు కదా లేక తర్వాత ఉంటారా? మేము విజయీగా అవుతాం, అయ్యాము మరియు అవుతాం కూడా అని భావించేవారు చేతులెత్తండి. చేతులైతే అందరు చాలా బాగా ఎత్తుతున్నారు. దానికి ధన్యవాదాలు కానీ ఈ చేతిని ఎప్పుడూ ఎత్తుతూ ఉండాలి, అప్పుడప్పుడు కాదు. ఎలాంటి వాయుమండలం తయారైనా కానీ మీరు మీ వాయుమండలంతో ఆ వాయుమండలాన్ని పరివర్తన చేయండి. ఆ వాయుమండలంలోకి


Created by Universal Document Converter

వచ్చేయకండి, ముందుకి నడవండి మరియు నడిపించండి. ఒకరికొకరు సహాయకారులు కదా! తోడుగా ఉండటం అంటే ముందుకి నడిపించటం. ఇప్పుడు ప్రతీ బిడ్డ ఏ లక్ష్యంతో ఉన్నారు! తీవ్ర పురుషార్ధం చేయాలి. ఢీలా పురుషార్ధం కాదు. అదే అయిపోతుంది, సరి అయిపోతుంది అని ఆలోచించకండి. సరిగ్గా అవ్వవలసిందే ఎందుకంటే బాబాతో ప్రేమ ఉంది కదా! బాబాతో ప్రేమ ఉంది మరయితే బాబాకి ఎవరితో ప్రేమ ఉంది? తీవ్ర పురుషార్ధి పిల్లలతో. అయితే మీరు ఏమవుతారు? తీవ్ర పురుషార్ధి. తీవ్ర పురుషార్ధి అయ్యి ఇతరులకు కూడా సహయోగి అవుతాం అనేవారు చేతులెత్తండి. చేతులెత్తటంలో తెలివైనవారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ధైర్యమైతే పెట్టుకున్నారు కదా! ధైర్యవంతులైన పిల్లలకు భగవంతుడు సహాయం అందిస్తారు. సహాయం తప్పకుండా లభిస్తుంది. నేను తయారవ్వ వలసిందే, చేయవలసిందే అని కేవలం కోరుకోండి అంతే. పురుషార్ధహీనంగా కాకూడదు, పురుషార్ధం చేయాలి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇప్పుడు కూడా చూస్తే కొంతమంది పిల్లలు ఏదైనా విషయం వచ్చేసరికి పురుషార్ధంలో బలహీనం అయిపోతున్నారు కానీ అలా కాకూడదు. శక్తివంతులు కండి, శక్తివంతులుగా తయారుచేయండి. తక్కువలో తక్కువ రోజూ వచ్చేవారికి తీవ్రపురుషార్ధులుగా అవ్వాలనే లక్ష్యం ఉందా? లక్ష్యం లేకుండా లేరు కదా! లక్ష్యమైతే ఉంది కానీ మధ్యలో ఏదో విషయం వచ్చేసరికి పురుషార్ధం యొక్క ఎన్నో విషయాలు ఆలోచిస్తున్నారు కానీ చేయటంలో మాత్రం కొంచెం బలహీనం అయిపోతున్నారు.

రోజూ అమృతవేళ పరిశీలించుకోండి - నా పురుషార్ధం యొక్క వేగం తీవ్రంగా ఉందా లేక నడుస్తున్నాను అంతేనా? చేరిపోతాం, అయిపోతాం... ఇలాంటి సంకల్పాలు చేయకండి. తీవ్ర పురుషార్ధిగా అవ్వండి. పురుషార్ధీలే కానీ తీవ్ర పురుషార్ధీయేనా అని పరిశీలించుకోండి. బాప్‌దాదాకి ఎవరు ప్రియమనిపిస్తారు? తీవ్ర పురుషార్ధులు. మరయితే ప్రతీ బిడ్డ ఏవిధంగా అవ్వాలి? తీవ్ర పురుషార్ధిగా తయారుకావాలి కదా? చేతులెత్తండి. తయారవ్వాలా? తయారవ్వాలా లేక తయారై నడుస్తున్నారా? ఇతరులకు కూడా సహాయపడాలి. ఈ లక్ష్యం ఉంది, ఎవరి మనస్సులో ఈ లక్ష్యం ఉందో వారు చేతులెత్తండి. మంచిది, చేతులైతే అందరు ఎత్తుతున్నారు. పదండి. వేగం కొంచెం తక్కువగా ఉంటే పెంచుకోండి ఎందుకంటే రోజురోజుకీ మాయ కూడా తన పని తాను చేస్తూ ఉంటుంది. కానీ మీరందరు ఎవరు? మీ టైటిల్ ఏమిటి? మాయాజీత్. ఎవరు మాయాజీత్‌గా అవుతారో వారు చేతులెత్తండి. అందరు చేతులెత్తారు. బాప్‌దాదాకి సంతోషం అనిపిస్తుంది, ధైర్యమైతే ఉంది, ధైర్యవంతులైన పిల్లలకి తండ్రి సహాయం అందిస్తారు. ధైర్యాన్ని కోల్పోవద్దు. బాప్‌దాదా యొక్క సహయోగం మీకు ఉంది. ధైర్యాన్ని కోల్పోయారంటే అన్నీ కోల్పోయినట్లే. ధైర్యం ఉంటే ధైర్యవంతులకి బాబా సహాయం చేస్తారు. సరేనా అయితే! ధైర్యవంతులు చేయి ఎత్తండి! కొందరు రెండు చేతులూ ఎత్తారు. మంచిది. చేయి ఎత్తటం సహజం కానీ పురుషార్ధం అనే చేతిని కూడా ఎత్తాలి. పిల్లల ఉత్సాహ ఉల్లాసాల యొక్క అలని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఎందుకంటే మొదటి నెంబరుగా అవ్వాలి అని ప్రతీ బిడ్డకి లక్ష్యం ఉంది. ఉంది కదా! రెండవ నెంబరుగా కాకూడదు కదా! కాకూడదు, మొదటి నెంబరుగానే అవ్వాలి అని అనుకునేవారు చేయి ఎత్తండి. చేతులైతే అందరు ఎత్తుతున్నారు. చేతులు మంచిగా ఎత్తుతున్నారు. మీరు చేతులెత్తటం చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు, సంతోషం చేస్తూ ఉండండి. మంచిది.

Created by Universal Document Converter

## మనోభిరాముడు మరియు దీపాల యొక్క స్మృతిచిహ్నమే దీపావళి, ప్రతీ ఒక్క బిడ్డ యొక్క మనస్సులో మనోభిరాముడు లీనమై ఉన్నారు....12-10-14

ప్రతీ ఒక్క మధురాతి మధుర ప్రియాతి ప్రియ దీపాలకు మనోభిరాముడు, దీపరాజు అయిన బాబా యొక్క చాలా చాలా శుభాకాంక్షలు, మనస్పూర్వక స్నేహం స్వీకరించండి. ప్రతీ ఒక్కరి మనస్సులో మనోభిరాముడు లీనమై ఉన్నారు. దీపరాజు మీ మనస్సులో నిండి ఉన్నారు కదా! చేయి ఎత్తండి. మీరు మాట్లాడకపోయినా కానీ మీ మనస్సు మాట్లాడుతుంది. ఏమి మాట్లాడుతుంది? పిల్లలైన మీరు దీపరాజు యొక్క దీపాలు, ఈ దీపం సదా వెలుగుతూ ఉంటుంది. అలా ఉన్నారు కదా! అలా ఉంటే చేయి ఎత్తండి. ఓహో దీపరాజు యొక్క దీపాలు ఓహో!! దీపం అయిన ప్రతీ బిడ్డని చూసి బాప్‌దాదా చాలా సంతోషిస్తున్నారు. మరియు మనస్సు సదా ఓహో దీపాలైన పిల్లలు ఓహో అని అంటుంది. ప్రతీ ఒక్క బిడ్డ లేదా ప్రతీ ఒక్క దీపం బాప్‌దాదాకి అతి ప్రియం. అతి ప్రియమైనవారు ఎందుకు? మనస్సులో ఎవరైనా ఉన్నారా? మనోభిరాముడైన బాబా ఉన్నారు. బాప్‌దాదా చూస్తున్నారు, ప్రతీ ఒక్కరి మనస్సులో మనోభిరాముడే కనిపిస్తున్నారు. మనోభిరాముని మనస్సులో ఉండటాన్ని గుర్తు చేస్తుంది ఈ దీపావళి. పేరే మనోభిరాముడు మరియు మీరు దీపాలు. ప్రతీ ఒక్కరి మనస్సులో నా బాబా లీనమై ఉన్నారు. నా అని అన్నారు కదా, నాది అనేది మర్చిపోవటం తక్కువ. అయితే ప్రతీ ఒక్కరి మనస్సులో ఎవరు ఉన్నారు? నా బాబా. బాబా మనస్సులో ఎవరు ఉన్నారు? ప్రతీ బిడ్డ. ఒకొక్క బిడ్డని చూసి బాప్‌దాదా ఏమనుకుంటున్నారు, ఓహో పిల్లలు ఓహో. నెంబరువారీగా ఉన్నారు కానీ బాబాకి అయితే ప్రతీ బిడ్డ ఓహో ఓహో. ప్రతీ బిడ్డ యొక్క మనస్సులో బాప్‌దాదా నిండి ఉన్నారు. మీ మనస్సులో ఎవరు ఉన్నారు అని మీలో మీరు ఎవరైనా అడిగితే ఏమి చెప్తారు? "నా బాబా" ఎందుకంటే నాది అనే దానిని మర్చిపోవటం కష్టం, జ్ఞాపకం చేయటం సహజం. మర్చిపోవటం కష్టం. అయితే బాప్‌దాదా చూస్తున్నారు, ఎక్కువమంది మనస్సులో బాప్‌దాదా ఇమిడి ఉన్నారు. బాప్‌దాదా కూడా ప్రతీ బిడ్డని చూసి అంటున్నారు ఓహో పిల్లలు ఓహో. ఈ సంబంధాన్ని సంగమయుగంలోనే ప్రత్యక్షంగా అనుభవం చేసుకుంటారు. అందరి మనస్సులో చూస్తే ఇప్పుడు ఏమి కనిపిస్తుంది? నా బాబా. మరియు బాప్‌దాదా మనస్సులో ఎవరు ఉన్నారు? ప్రతీ బిడ్డ. బాబాకి ఎంతోమంది పిల్లలు, అయినా కానీ అందరు హృదయంలో ఉన్నారు. ఈ ఆత్మిక బంధం ఈ సంగమయుగంలోనే అనుభవం చేసుకోగలరు. ప్రతీ బిడ్డ ఏమంటారు? నా బాబా. బాబా ఏమంటారు? నా పిల్లలు. ఈ సంబంధం ప్రత్యక్ష రూపంలో ఇప్పుడే సంగమయుగంలోనే అనుభవం చేసుకుంటారు.

బాబా కూడా ఒకొక్కరినీ చూసి నా ప్రియమైన పిల్లలూ! అని అంటారు. మరియు పిల్లలు ఏమంటారు? మా ప్రియమైన బాబా. అందరు సంతోషంగా ఉన్నారు కదా! సంతోషమనే ఆహారం సదా బాబా ద్వారా లభిస్తూ

ఉంటుంది. పిల్లలు కూడా బాబా ద్వారా లభించిన వరదానాన్ని మనస్సులో సదా గుర్తు ఉంచుకుంటున్నారు. ఈ సంఘటనలో బాబా ప్రత్యక్షంగా తన పిల్లలను చూస్తున్నారు మరియు

Created by Universal Document Converter

పిల్లలు బాబాని చూస్తున్నారు. బాబా అంటున్నారు, ఓహో పిల్లలు ఓహో. ప్రతీ ఒక్కరి ముఖంలో ఏమి కనిపిస్తుంది? పరమాత్మ యొక్క ప్రేమ. పిల్లలందరు బాబా యొక్క శుభాకాంక్షలతో సదా సహజంగా ఎగురుతూ ఉన్నారు. ఎగిరే వారే కదా! చేయి ఎత్తండి. నడిచేవారు కాదు, ఎగిరేవారు. అందరు ఎగిరేవారేనా లేక నడిచేవారు కూడా ఉన్నారా? ఎగురుతూ ఉన్నారు ఎందుకంటే ఇప్పుడు ఈ సమయమే ఎగిరే సమయం. అందరి మనస్సులో ఇదే పాట - ఓహో బాబా, ఓహో నేను. అందరి మనస్సులో ఎవరు ఉన్నారు? చెప్పండి. నా బాబా. సదా నావారు అనే స్వరూపంలో అనుభవంలో ఉంటున్నారా లేక కార్యవ్యవహారాల్లో పడి మర్చిపోతున్నారా? నాది అనుకున్న చిన్న వస్తువుని కూడా మర్చిపోవటం కష్టం. నాదిగా చేసుకుంటే స్మృతి అమరంగా ఉంటుంది. అయితే ప్రతీ ఒక్కరి మనస్సు ఏమంటుంది? నా బాబాయా లేక బ్రహ్మాకుమారీల బాబాయా? నా బాబా. మరియు బాప్‌దాదా కూడా ప్రతీ బిడ్డని చూసి నా పిల్లలు అని సంతోషిస్తున్నారు.

ఈరోజు దీపావళి, బాప్‌దాదా మరియు మీరందరు కూడా దీపరాజు మరియు దీపాలను చూస్తున్నారు. దీపరాజు ఒకొక్క దీపాన్ని చూసి సంతోషిస్తున్నారు. మరియు ఏ పాట పాడుతున్నారు? ఓహో నా పిల్లలు ఓహో!! మీరు ఓహో పిల్లలు కదా! ఓహో పిల్లలు ఎవరైతే ఉన్నారో వారు చప్పట్లు కొట్టండి. అయితే ఈరోజు అందరి మనస్సులో, ఈ సమయంలో మీ మనస్సులో ఎవరున్నారు? నా బాబా. అందరు ముఖం నవ్వుతూ ఉంది ఎందుకంటే ఓహో బాబా ఓహో.

ఈరోజు పిల్లలు కూడా తండ్రిని ఎదురుగా చూస్తున్నారు మరియు తండ్రి కూడా పిల్లలను ఎదురుగా చూస్తున్నారు. కొందరు దూరంగా ఉన్నా కానీ బాబా అయితే మీ మనస్సులో ఇమిడి ఉన్నారు కదా! ఇమిడి ఉన్నారా బాబా మీ మనస్సులో? చేయి ఎత్తండి. అందరి మనస్సులో బాబా ఉన్నారా? ఇంకేమీ లేదు కదా! బాబా హృదయంలో కూడా ప్రతీ బిడ్డ ఉన్నారు. పిల్లలు లేకుండా బాబా ఉండలేరు మరియు పిల్లలు కూడా బాబా లేకుండా ఉండలేరు. తండ్రి మరియు పిల్లల యొక్క ఈ కలయిక ఈ సంగమయుగం యొక్క బహుమతి, ఇది కల్పమంతటిలో ఒకసారే జరుగుతుంది. సంగమ యుగంలో అనేకసార్లు జరుగుతుంది కానీ సంగమయుగంలో మాత్రమే జరుగుతుంది. ఈ జీవితం ఎంత సరళమైనది. ఏ హఠయోగ క్రియలు చేయనవసరం లేదు. కేవలం నా బాబా అంతే. నాది అనుకున్నది మర్చిపోవటం కష్టం. చిన్న వస్తువు అయినా కానీ నాది అనుకుంటే ఎంతగా గుర్తు ఉంటుందో! అలాగే బాబాకి కూడా ప్రతీ బిడ్డ ప్రియమే. ఇంతమంది పిల్లలు ఉన్నారు కదా కనుక నన్ను బాబా జ్ఞాపకం చేస్తున్నారో లేదు అనేది లేదు. బాబా విశ్వానికి తండ్రి. వారిలో ముఖ్య సంబంధంలో ఉన్నవారు ఎవరు? పిల్లలైన మీరు. ఒకొక్కరు ఎంతో ప్రియమైనవారు. ప్రియమైన బాబా అని మీరంటారు, నా మధురాతి మధుర ప్రియాతి ప్రియ పిల్లలు అని బాబా అంటారు. ఒకొక్క బిడ్డ బాప్‌దాదా మనస్సుకి ప్రియమైనవారు.

కనుక ఈరోజు కూడా మనస్సుకి ప్రియమైన పిల్లలు తండ్రితో కలుసుకోవడానికి ఎక్కడెక్కడి నుండో వచ్చారు. దీపావళి జరుపుకుంటున్నారు. బాప్‌దాదా అయితే చైతన్య దీపాలను చూసి ఓహో పిల్లలు ఓహో అని సంతోషపడుతున్నారు. ఓహో ఓహో కదా! ఓహో ఓహో యేనా? ఎవరెవరు ఓహో ఓహోయో చేతులెత్తండి. అందరూనా? బాప్‌దాదా యొక్క హృదయంలో కూడా పిల్లలే ఉన్నారు. ఎవరు బాబా హృదయంలో ఉండగలరు? అది అయితే మీకు తెలుసు కదా. తండ్రి మనస్సులో పిల్లలు, పిల్లల మనస్సులో తండ్రి ఉన్నారు. ఈ సంగమయుగం యొక్క సంబంధం

Created by Universal Document Converter

కల్పమంతటిలో ఉండదు. ఇప్పుడే ఉంది, అది కూడా ఈ జన్మలోనే భాగ్యం. దీపావళి జరుపుకుంటున్నారు కదా! ప్రతీ ఒక్క దీపం దీపరాజుకి ప్రియమైనవారు. ఏ బిడ్డ అయినా తమని తాము ఏవిధంగా భావించుకున్నా కానీ బాబాకి అయితే ప్రతీ బిడ్డ, మనస్సుకి ప్రియమైనవారే. ప్రతీ ఒక్కరి మనస్సులో ఏముంది? పిల్లల మనస్సులో బాబా, బాబా మనస్సులో పిల్లలు.

## పార్టీలతో మాట్లాడిన మహావాక్యాలలో ముఖ్య మహావాక్యాలు

సంతోషాన్ని ఎప్పుడూ పోగొట్టుకోకూడదు. పరిస్థితులు వస్తాయి కానీ పరిస్థితులు సంతోషాన్ని పోగొట్టకూడదు. సంతోషం అనేది మీది, కనుక మీ వస్తువుని మీరు పోగొట్టుకోకూడదు. విషయాలు వస్తాయి అవి కూడా పరీక్షలు. మంచి పురుషార్థం చేసే పిల్లలు పరీక్షల్లో సదా పాస్ అవుతారు. వారికి పరీక్ష కష్టమైనది కాదు. తయారుగా ఉంటారు. అలా తయారుగా ఉన్నవారి గుర్తు - వారి ముఖం ఎల్లప్పుడూ సంతోషంగా కనిపిస్తుంది. డబల్ సంబంధాల్లో ఉంటున్నారు కదా, లౌకికంలో మరియు అలౌకికంలో కూడా. ఎన్ని విషయాలు వచ్చినా కానీ ఎవరైతే సదా సంతోషంగా ఉంటారో వారు అడుగు ముమ్ముందుకు వేసుకుంటూ వెళ్ళిపోతారు. అలాంటి పిల్లలను చూసి బాబాకి సూక్ష్మంగా వారిపై మనస్పూర్వక ప్రేమ ఉంటుంది. నేనంటే బాబాకి ప్రేమ అని వారు కూడా అనుభవం చేసుకుంటారు. ఇలా మనస్సుతో సంతోషంగా ఉండే పిల్లలు చాలామంది ఉన్నారు. మరియు సదా సంతోషంగా ఉంటారు. ఎవరైతే సంతోషంగా లేరో వారు కూడా సదా సంతోషంగా ఉండండి.

పిల్లలందరికీ మనస్సుతో లేదా ప్రాణప్రద ప్రేమతో బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులను స్వీకరించండి. ఈ ప్రియస్మృతులను సదా వెంట ఉంటే ఏ విఘ్నం రాలేదు. విఘ్నముక్తులు అయిపోతారు. నా బాబా అంతే. మామూలుగా కూడా నాది అనే దానిని మర్చిపోలేరు. నా బాబా మరియు బాబా ఇచ్చే వారసత్వం ఇది స్మృతి రావటం ద్వారా సదా సంతోషంగా ఉంటారు. ఒకొక్కరినీ బాబా మనస్సుతో కలుసుకుంటున్నారు. వెనుక కూర్చున్న వారిని కలుసుకోలేదు అని ఏమీ లేదు. కలుసుకుంటున్నారు. బాప్‌దాదాకి ప్రతీ బిడ్డ సమీపమే. ఇక్కడికి వచ్చినా రాకపోయినా కానీ నలువైపుల ఉన్న పిల్లలందరికీ బాప్‌దాదా స్మృతి ఇస్తున్నారు. అందరి మనస్సులో మధురమైన బాబా, మధురమైనవారు, ప్రియమైనవారు. నోటితో ఎవరూ అనటం లేదు కానీ అందరి మనస్సులో ఇదే మాట. బాప్‌దాదా కూడా ఓహో పిల్లలు ఓహో అని అంటున్నారు.

దీపావళి శుభాకాంక్షలు - బాప్‌దాదా తరపున ప్రతీ ఒక్క బిడ్డకి, ఎదురుగా ఉన్నా, సెంటర్‌లో ఉన్నా, దేశంలో ఉన్నా, విదేశంలో ఉన్నా, అందరికీ ఒకొక్కరికీ బాప్‌దాదా దీపావళి యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఇదేవిధంగా సదా బాప్‌దాదా ద్వారా సఫలతా సితార అనే సర్టిఫికెట్ తీసుకుంటూ ఉండాలి. ఇప్పుడు ఈ సమయంలో సఫలతామూర్తులు కదా! సదా సఫలతామూర్తులుగా సదా ఒకరికొకరు సంతోషం యొక్క శుభాకాంక్షలను ఇస్తూ ఉండాలి మరియు తీసుకుంటూ ఉండాలి. అందరు సంతోషంగా ఉన్నారా? అందరు దీపావళి జరుపుకున్నారు అంటే సదా దీపం వలె మెరుస్తూ ఉంటారు. ఏ విషయం కూడా దీపాల యొక్క వరుసను కదపలేదు. సదా సంతోషంగా ఉండాలి మరియు సంతోషాన్ని పంచాలి. దీపావళి యొక్క ఈ స్లోగన్ సదా గుర్తు ఉండాలి.

Created by Universal Document Converter

**మీ యొక్క జాగృత దివ్య స్వరూపంలో ఎలా ఉండాలంటే మీ ఎదురుగా వచ్చిన వారి యొక్క దీపం వెలిగిపోవాలి, మీ యొక్క సాధారణ స్వరూపం వారికి కనిపించకూడదు ....5-11-14**

నలువైపుల వెలిగి ఉన్న చైతన్య దీపాలందరికీ దీపరాజు యొక్క ఓం శాంతి! ఈ చైతన్య దీపాలు ఎంతో ప్రియమైనవి. మీ అందరి యొక్క స్మృతిచిహ్నం విశ్వంలో జరుపుకుంటున్నారు. చైతన్య దీపాలైన మీరు దీపరాజుతో కలుసుకుంటున్నారు. ప్రతీ ఒక్క దీపం దీపరాజు యొక్క స్మృతిలో ప్రకాశిస్తూ ఉంది. బాప్‌దాదా కూడా ప్రతీ దీపానికి చాలా చాలా చాలా మనస్సుతో ప్రియస్మృతులు ఇస్తున్నారు. ప్రతీ దీపం చాలా స్నేహి మరియు మనస్సులో లీనమై ఉన్నవారు. నలువైపుల యొక్క వెలుగు మనస్సుని ఎంతగానో ఆకట్టుకుంటుంది. అందరి మనస్సు నుండి ఏమి వస్తుంది? ఓహో ఓహో ఓహో!!! ఏ చైతన్య దీపాల యొక్క స్మృతిచిహ్నం విశ్వంలో జరుపుకుంటున్నారో ఆ చైతన్య దీపాలు దీపరాజుతో కలయిక జరుపుకోవటానికి చేరుకున్నారు. రానున్న దీపాలన్నింటినీ చూసి దీపరాజు యొక్క మనస్సు ఎంతో సంతోషం అవుతూ ఉంది. ఓహో నా దీపాలూ ఓహో !! ప్రతీ ఒక్క దీపం యొక్క జ్యోతి నెంబరువారీగా ప్రకాశిస్తూ ఉంది. ఆ జ్యోతిని చూసి బాప్‌దాదా దీపాలందరికీ శుభాకాంక్షలు ఇస్తున్నారు. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మీ స్మృతిచిహ్నమే విశ్వంలో జరుపుకుంటున్నారు. మరియు చైతన్య దీపాలైన మీరు దీపరాజుతో కలయిక జరుపుకుంటున్నారు. ఈ కలయిక కూడా చాలా అతీతమైనది మరియు ప్రియమైనది. ప్రతీ దీపం యొక్క మనస్సులో ఎవరు ఉన్నారు? దీపరాజు అయిన నా బాబా. ప్రతీ ఒక్కరి ముఖంలో దీపరాజు యొక్క స్మృతి ఇమిడి ఉండటం చూస్తున్నారు.

ఈరోజు మీరు కూడా విశ్వంలో మీ స్మృతిచిహ్నాన్ని చూస్తున్నారు కదా! నలువైపుల ఎంతోమంది భక్తులు దీపాలైన మిమ్మల్ని చూసి మిమ్మల్ని జ్ఞాపకం చేస్తున్నారు. మరియు చైతన్య దీపాల రూపంలో మీరేమో దీపరాజుతో కలయిక జరుపుకుంటున్నారు. ఈ మిలనం యొక్క రోజునే దీపావళి రూపంలో జరుపుకుంటున్నారు. మీ స్మృతిచిహ్నాన్ని చూసి మీ అందరికీ కూడా సంతోషంగా ఉంటుంది కదా! మనస్సులో ఓహో దీపరాజు ఓహో  అనుకుంటున్నారు. ప్రతీ సంవత్సరం యొక్క స్మృతిచిహ్నంగా తయారుచేసేశారు. మీకు తెలుసు - ఈ దీపాల యొక్క జ్వాల ఏమిటో! వెలుగు ఏమిటో! భక్తులైతే ఏదొక వెలుగుని వెలిగిస్తారు. కానీ సత్యమైన దీపాలైన మీకు తెలుసు, దీపరాజు మరియు దీపాల యొక్క కలయిక ఇప్పుడు జరుగుతుంది అని. బాప్‌దాదా కూడా ఒకొక్క దీపాన్ని చూసి ముందు నుండి వెనుక ఉన్నవారిని దూరం నుండి చూసి సంతోషిస్తున్నారు. ఓహో దీపరాజు యొక్క దీపాలు ఓహో! మీ యొక్క స్మృతిచిహ్నాన్నే చూస్తున్నారు మరియు చైతన్య రూపంలో దీపరాజుతో కలుసుకుంటున్నారు. ఒకొక్క దీపం యొక్క వెలుగు ఎంతగానో ప్రియమనిపిస్తుంది. స్థూలంగా కూడా పది పన్నెండు దీపాలను ఒకచోట పెడితే ఆ జ్యోతి ఎంత బావుంటుందో కదా! బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు, ఇంతమంది చైతన్య దీపాలు సన్ముఖంగా కనిపిస్తున్నారు మరియు బాప్‌దాదా ప్రతీ ఒక్క దీపం గురించి ఇదే మాట చెప్తున్నారు ఓహో దీపాలు ఓహో! బాప్‌దాదాయే చైతన్యంగా దీపాలను చూడగలుగుతున్నారా లేక

Created by Universal Document Converter

బాబా పిల్లలు కూడా ఒకరినొకరు చూస్తున్నారా? మీరందరు ఏ రూపంలో కూర్చున్నారు. చైతన్య దీపాల రూపంలో కదా! ప్రతీ ఒక్కరి జ్యోతి యొక్క దృశ్యాన్ని చూస్తే చాలా సహజంగా సుందరంగా కనిపిస్తుంది. ముఖమంతా దీపంలా మెరిసిపోతూ ఉంది. మీరు కూడా మిమ్మల్ని మీరు ఆ రూపంలోనే తెలుసుకుంటున్నారు మరియు మిమ్మల్ని మీరు సాక్షిగా అయ్యి చూసుకుని ఎంతో నవ్వుతున్నారు. బాప్‌దాదా కూడా నవ్వుతూ ఉన్న ప్రతీ దీపాన్ని చూసి చైతన్య దీపాల యొక్క దీపావళిని జరుపుకుంటున్నారు. ప్రతీ ఒక్క దీపం తన దివ్యజ్యోతిని వ్యాపింపచేస్తుంది. ఇన్ని దీపాలు స్థూలంగా వెలిగితే ఎంత సుందరంగా కనిపిస్తాయో! కానీ బాప్‌దాదా చైతన్య సత్యమైన దీపాల యొక్క మాలను చూస్తున్నారు. ప్రతీ ఒక్క దీపం తమ తమ ప్రత్యక్ష ధారణల స్వరూపాన్ని బాప్‌దాదా చూస్తున్నారు మరియు సంతోషిస్తున్నారు. ఓహో నా వెలిగిఉన్న దీపాలు ఓహో!!

బాప్‌దాదా చైతన్య దీపాలైన మిమ్మల్ని చూసి ఎంతగానో సంతోషిస్తున్నారు. ఓహో దీపాలు ఓహో!! మీ అందరికీ కూడా మీ యొక్క స్వరూపం వెలిగి ఉన్న దీపంగా కనిపిస్తుంది కదా! బాప్‌దాదాకి అయితే వెలుగుతూ ఉన్న దీపాలు అన్నీ చాలా మంచిగా కనిపిస్తున్నాయి. నెంబరువారీగా అయితే ఉన్నారు కానీ వెలిగిఉన్న దీపాల యొక్క సభని చూసి ఎంతగానో సంతోషిస్తున్నారు. ఓహో వెలిగి ఉన్న దీపాలూ ఓహో!! సదా జాగృతిజ్యోతి. భక్తులు ఎంతో ప్రేమతో జ్ఞాపకం చేస్తున్నారు మరియు బాప్‌దాదా తన ఎదురుగా ఉన్న దీపాలను చూసి సంతోషిస్తున్నారు ఓహో దీపాలూ ఓహో!! మీరందరు కలిసి విశ్వంలో దీపం వెలిగించారు మరియు వెలిగిస్తూ ఉంటారు. అయితే బాప్‌దాదా ఏమి చూస్తున్నారు! చైతన్య దీపాలను చూసి చాలా సంతోషిస్తున్నారు ఓహో పిల్లలూ ఓహో! ఓహో దీపాలూ ఓహో!!

ఇప్పుడు ఇక ముందు కూడా మీ జ్యోతి ద్వారా దీపం యొక్క జ్యోతి ద్వారా ఇతరులను దీపంగా తయారుచేసి దీపాన్ని వెలిగిస్తూ వెళ్ళండి. విశ్వంలో చైతన్య దీపాల గురించి తెలియదు. కనుక స్థూల దీపాలను వెలిగిస్తారు కానీ మీరందరు ఈరోజు ఎవరిని చూస్తున్నారు? వెలిగి ఉన్న దీపాలను, ముఖంలో చైతన్యంగా చూస్తున్నారు. బాప్‌దాదా కూడా చైతన్య రూపంలో ఒకొక్క బిడ్డకి దీపం రూపంలో వెలుగుతూ ఉండటం చూసి సంతోషిస్తున్నారు. వెలుగులో తేడా అయితే ఉంది, నెంబరువారీగా ఉన్నారు కానీ ఆరిపోవటం నుండి వెలిగారు కదా! కనుక బాప్‌దాదా వెలిగి ఉన్న దీపాల యొక్క సభని చూస్తున్నారు. వారయితే కేవలం దీపాలను వెలిగిస్తారు కానీ బాప్‌దాదా వెలిగి ఉన్న దీపాల యొక్క సభని చూస్తున్నారు. సంఘటనని చూస్తున్నారు. ఇది ఎంత అతీతమైనదో చెప్పండి. ఒకొక్క చైతన్య దీపం తమ జ్యోతిని తెలుసుకుంటున్నారు. బాప్‌దాదా అయితే స్వరూపాన్ని చూస్తున్నారు, పిల్లలు బుద్ధి ద్వారా తెలుసుకుంటున్నారు. అయితే మీరందరు కూడా ఈ సభలో దీపావళి, సత్యమైన దీపాల యొక్క దీపావళి, వెలిగి ఉన్న దీపాల యొక్క దీపావళిని చూస్తున్నారు కదా! చూస్తున్నారా? చేయి ఎత్తండి. మిమ్మల్ని మీరు కూడా చూసుకుంటున్నారు కదా!

బాప్‌దాదా చైతన్య దీపాలను చూసి చాలా సంతోషిస్తున్నారు. ఓహో దీపాలు ఓహో! ఒకొక్క దీపం తమ తమ వెలుగుతో ఏమి మెరుపుని చూపిస్తుందో! ప్రతీ ఒక్కరి ముఖం తమ తమ వెలిగి ఉన్న ముఖాలతో తమ పరిచయాన్ని ఇస్తున్నాయి. కనుక ఈరోజు దీపరాజు సత్యమైన దీపాలైన పిల్లలను చూసి ఎంతో హర్షిస్తున్నారు ఓహో దీపాలైన పిల్లలు ఓహో!! మీరు కూడా ఇప్పుడిప్పుడే వెలిగి ఉన్న రూపం నుండి మీ భక్తులు అనేకమంది సాక్షాత్కారం చేయిస్తూ ఉన్నారు.

Created by Universal Document Converter

ద్వాపరయుగం నుండి మొదలుకుని మీ భక్తులు ఎంతమంది ఉంటారు? మీ రూపాన్ని తెలుసుకున్నా తెలుసుకోకపోయినా కానీ వారికి డ్రామా చూపిస్తుంది, మా దీపరాజులు వచ్చేశారు. మీరు ఇక్కడ సాధారణ రూపంలో కూర్చున్నారు కానీ మీ భక్తులు మిమ్మల్ని దీపం రూపంలో చూస్తున్నారు. మరియు బాప్‌దాదా ఓహో పిల్లలు ఓహో అనే స్వరూపంలో చూస్తున్నారు. దీపరాజు మరియు దీపాల యొక్క ఈ కలయిక ఎంత సుందరమైనది. బాబా మనస్సులో ఓహో పిల్లలు ఓహో అనే మాట వస్తుంది. పిల్లల యొక్క మనస్సులో ఓహో బాబా ఓహో!! అని వస్తుంది. అయితే అందరు సంతోషంగా ఉన్నారా? ఉన్నారా? చేయి ఎత్తండి. ఓహో పిల్లలు ఓహో!! ఏ విషయం వచ్చినా కానీ వెలిగి ఉన్న మీ దీపాల ఎదురుగా రాగానే దీపం వెలిగిపోవాలి. అటువంటి దీపరాజులు మీరు, మీ ఎదురుగా రాగానే వారు తమ స్వరూపాన్ని తెలుసుకోవాలి. మీ ఎదురుగా రాగానే మీ యొక్క దివ్యస్వరూపం కనిపిస్తుంది, సాకార సాధారణ స్వరూపం మాయం అయిపోతుంది, ఇటువంటి సమయం కూడా రానున్నది. ఎలాగైతే మీరు బాప్‌దాదా ఎదురుగా రాగానే ఎటువంటి సమయమో అటువంటి స్వరూపంలో బాప్‌దాదా చూస్తారో అలాగే మీరందరు కూడా అలా కనిపిస్తారు. సాధారణంగా కనిపించరు. సాధారణ రూపంలో దేవతగా లేదా దేవీ రూపంగా కనిపిస్తారు. ఇప్పుడు కూడా కొంతమంది పిల్లల ద్వారా ప్రత్యక్షంగా ఇలాంటి అనుభవం జరుగుతుంది. కానీ అందరు ఇటువంటి స్థితికి చేరిపోతారు.

బాప్‌దాదా ఈరోజు మీ అందరినీ చైతన్య దీపాల రూపంలో చూస్తున్నారు మరియు ప్రతీ ఒక్కరి గురించి ఓహో ఓహో అనే మాట వస్తుంది. అందరు సంతోషంగా ఉన్నారా? సంతోషంగా ఉన్నారా? చేయి ఎత్తండి. ఓహో! సంతోషం అనేది మీది, సంతోషం పరాయిది కాదు, మీది. దానిని మీలో తెచ్చుకోండి. అంతే ఇంకేమి చేయాలి! మంచిది.

**మనోభిరాముడిని మనస్సులో పెట్టుకుని మిలనం జరుపుకుంటూ సదా సంతోషంగా ఉండండి, రోజుకి ఆరంభం అమృతవేళ కనుక అమృతవేళ యొక్క అమృతం తప్పక త్రాగాలి...30-11-14**

ఈరోజు పిల్లలతో కలుసుకుని బాప్‌దాదా సంతోషిస్తున్నారు మరియు ఓహో పిల్లలూ!!ఓహో!! అని మనస్సులో అనుకుంటున్నారు. తండ్రి పిల్లల ఈ కలయిక ఎంత ప్రియమైనది! ప్రతీ బిడ్డ స్నేహం మరియు ఉల్లాసంతో కలుసుకుంటున్నారు. ఈ స్నేహంలో దు:ఖాలన్నింటినీ మరిచిపోయి బాబా స్నేహంలో సంబంధంలో తండ్రి మరియు పిల్లలు కలుసుకుంటున్నారు. ఓహో ఈ కలయిక ఓహో!! తండ్రి తన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు తండ్రిని చూసి సంతోషిస్తున్నారు. ఒకొక్క బిడ్డ నవ్వుతూ ఉన్నారు బాబా కూడా దగ్గరగా ఉన్న లేదా దూరంగా ఉన్న పిల్లలను చూసి హర్షిస్తున్నారు. తండ్రి మరియు పిల్లల యొక్క ఈ కలయిక అలౌకికమైనది. ఒకొక్క బిడ్డని చూసి తండ్రి హర్షిస్తున్నారు. పిల్లలు కూడా తండ్రిని సాకార రూపంలో చూసి హర్షిస్తున్నారు. ఈ అలౌకిక కలయిక ఎంత ప్రియమైనది ఎంత అతీతమైనది! ప్రతీ ఒక్కరి, ఎక్కువమంది ముఖం నవ్వుతూ ఉంది. బాప్‌దాదా నలువైపుల ఉన్న ఒకొక్క బిడ్డని చూసి ఓహో పిల్లలూ ఓహో అని మనస్సులో పాడుకుంటున్నారు. పిల్లల మనస్సు యొక్క పాట కూడా వినిపిస్తుంది. తండ్రి మరియు పిల్లల


Created by Universal Document Converter

యొక్క ఈ కలయిక అతీతమైనది మరియు అతి ప్రియమైనది. మిలనం యొక్క మనస్సు యొక్క సంతోషం ముఖంలో కనిపిస్తుంది. ఒకొక్క బిడ్డని చూసి బాప్‌దాదా ఒకొక్క బిడ్డని ఓహో పిల్లలూ ఓహో అని అంటున్నారు. అలా అంటూ కలుసుకుంటున్నారు. చివర కూర్చున్నా కానీ దూరంగా ఉన్నా కానీ బాబాకి సమీపంగా ఉన్నారు.

సీజన్ యొక్క మొదటిరోజు అయిన ఈరోజు ఎంత సుందరమైనది! పిల్లల యొక్క మనస్సులో కూడా ఓహో బాబా ఓహో! బాబా మనస్సులో కూడా ప్రతి బిడ్డ గురించి, ముందు కూర్చున్నా వెనుక కూర్చున్నా అందరు బాబా ఎదురుగా ఉన్నారు. ఈనాటి ఈ కలయిక యొక్క రోజుని గుర్తు చేసుకుంటూ చేసుకుంటూ ఇప్పుడు ఎదురుగా వచ్చి కలుసుకుంటున్నారు. బాబా కూడా ప్రతీ బిడ్డ యొక్క భాగ్యాన్ని చూసి ఏమి పాడుతున్నారు? ఒకొక్క బిడ్డ ముందు ఉన్నా, వెనుక ఉన్న చివరి బిడ్డ కూడా బాబా మనస్సులో ఎదురుగానే ఉన్నారు. బాబా కూడా పిల్లలని కలుసుకుని పిల్లల యొక్క పాట పాడుతున్నారు. ఓహో ప్రియమైన పిల్లలూ ఓహో! ఓహో గారాభ పిల్లలూ ఓహో! ఈ సమయంలో కూడా మనస్సులో కలుసుకుంటూ ఉన్నారు. పిల్లలు లేకుండా ఉండటం బాబాకి కూడా ఇష్టమనిపించదు మరియు పిల్లలకేమో మనస్సులో సదా బాబా స్మృతియే ఉంటుంది. మీ అందరి మనస్సులో ఎవరి స్మృతి ఉంది? బాబా స్మృతి అని అంటారు కదా! బాబా మనస్సులో ఎవరు ఉన్నారు? మీ ఒకొక్కరినీ బాబా మర్చిపోగలరా? నెంబరువారీగా అయితే ఉంటారు కానీ అందరు పిల్లలే కదా!

మనస్సులో గుర్తు చేసుకునే పిల్లలను ఈరోజు ఎదురుగా చూసి బాప్‌దాదా ఎంతగానో సంతోషిస్తున్నారు. ఒకొక్క బిడ్డని చూసి ఓహో పిల్లలూ ఓహో అని మనస్సు పాడుతుంది. పిల్లలు కూడా అంటారు - మా మనస్సులో ఎవరు ఉన్నారు అని. బాబా కూడా అంటారు - నా మనస్సులో ఎవరు ఉన్నారు అని. అందరికీ తెలిసిందే, చెప్పవలసిన అవసరం లేదు. పిల్లలు కూడా బాబాని మర్చిపోలేరు మరియు బాబా కూడా పిల్లలని మర్చిపోలేరు. మనస్సులో సదా బాబా స్మృతియే ఉంటుంది, బాబా హాజరై ఉంటారు. సూక్ష్మంగా అయితే కలుసుకుంటూ ఉంటారు కానీ సాకారంలో ఒకొక్క బిడ్డని చూసి దూరంగా ఉన్నా కానీ సమీపమే. బాప్‌దాదా మనస్సులో ప్రతీ బిడ్డ నెంబరువారీగా స్మృతిలో ఉన్నారు. కనుక ఈరోజు ఒకొక్క బిడ్డని సాకార రూపంలో చూసి ఓహో పిల్లలూ ఓహో అనే పాట పాడుతున్నారు. అందరి మనస్సులో ఎవరు ఉన్నారు? ఎవరు? నా బాబా అని అంటారు. బాబా కూడా ఏమంటారు? ఎంతమంది ఉన్నా ఎక్కడ ఉన్నా కానీ ప్రతీ ఒక్కరు మనస్సులో ఉన్నారు. అందువలనే బాబాని మనోభిరాముడు అని అంటారు. బాబా ఒకొక్క బిడ్డని సాకార రూపంలో చూస్తూ ఎంతో సంతోషిస్తున్నారు, అది అయితే పిల్లలకు కూడా తెలుసు, బాబాకి కూడా తెలుసు. అందరు మనస్సుతో సంతోషంగా ఉన్నారా? చేతులెత్తండి. మనస్సులో సంతోషంగా ఉన్నారా? ఎందుకు? బాబాకి తెలుసు - ఒకవేళ ఏదైనా విషయం వచ్చినా కానీ బాబాని స్మృతి చేస్తారు మరియు స్మృతి చేయగానే బాబా హాజరు అయిపోతారు. బాబాకి ఎంతమంది పిల్లలు ఉన్నా కానీ పిల్లలు బాబాని మర్చిపోలేరు, బాబా పిల్లలని మర్చిపోలేరు. ఇది చిన్న హాలు. ఈ హాలుని బట్టి సాకార రూపంలో ఇంతమంది కూర్చుని ఉన్నారు కానీ ఆకారి రూపంలో ప్రత్యక్షం చేస్తే ఎంతమంది పిల్లలు ప్రత్యక్షమవుతారు! ప్రతీ ఒక్కరు ఏదో ఒక సమయంలో అయితే స్మృతి చేస్తూ ఉంటారు కదా! బాప్‌దాదా దగ్గర ఆకారి రూపంలో ప్రత్యక్షమవుతారు.


Created by Universal Document Converter

పిల్లలు కూడా అనుభవం చేసుకుంటారు, బాబా కూడా అనుభవం చేసుకుంటారు ఎందుకంటే పిల్లలు బాబాని కలుసుకోకపోతే ఒంటరి అయిపోతారు, బాబా కూడా పిల్లలని కలుసుకోకపోతే ఒంటరి అయిపోతారు. సూక్ష్మంలో అయితే అందరినీ ప్రత్యక్షం చేయగలరు కానీ సాకారం మరియు సూక్ష్మ రూప కలయికలో తేడా

ఉంది. మీరు కూడా అనుభవం చేసుకుంటారు కదా! ఈరోజు సీజన్ యొక్క మొదటిరోజు, అనుకోకుండా ఏదొక కార్యక్రమం జరుగుతూనే ఉంటుంది అందువలన ఈరోజు ఎంతమంది వచ్చారో అంతమందితో సాకార మిలనం జరుపుకుంటున్నారు. అయితే పిల్లలందరు సదా సంతోషంగా ఉంటున్నారా? లేక అప్పుడప్పుడా? ఏ పరిస్థితి వచ్చినా కానీ ఎందుకంటే కలియుగం కదా అయినా సదా సంతోషంగా ఉంటున్నారా? తండ్రి మరియు పిల్లల యొక్క సంబంధం ఎలాంటిదంటే పిల్లలు అంటారు బాబా అని, బాబా అంటారు పిల్లలూ అని. ఈ కలయిక ఇలా జరుగుతూనే ఉంటుంది, జరుగుతుంది కదా! చేతులెత్తండి, జరుగుతుందా? ఇక్కడ కూడా (టి.వి.) కనిపిస్తున్నారు. చూడండి, తండ్రి పాత్రతో పాటు ఈ సాధనాలు కూడా వచ్చాయి. దూరంగా కూర్చున్నా కానీ చివరి వారు కూడా దగ్గరగా కనిపిస్తున్నారు.

సంగమయుగంలో ఎప్పుడైతే బాబా వస్తారో అప్పటి నుండి విజ్ఞానం కూడా మీకు మంచిగా సహాయకారి అవుతుంది. ఎక్కడి వారు అక్కడ ఉండే మురళీ వినాలంటే వినవచ్చు. సాధనం కావాలి. ఎలాఅయితే మీరు బాబాని స్మృతి చేయకుండా ఉండలేరో అలాగే బాబా కూడా పిల్లలను గుర్తు చేసుకోకుండా ఉండలేరు. బాబా కూడా పిల్లలను ప్రత్యక్షం చేసుకుని కలుసుకుంటారు, కలుసుకోకుండా ఉండలేరు. ఈరోజు సాకార రూపంలో కలుసుకునే రోజు. బాబా తన పిల్లలని చూస్తున్నారు మరియు పిల్లలు బాబాని చూస్తున్నారు. అందరు సదా సంతోషంగా ఉంటున్నారా? కొందరు అప్పుడప్పుడు సంతోషంగా ఉంటున్నారు కొందరు సదా సంతోషంగా

ఉంటున్నారా? సదా సంతోషంగా ఉండేవారు బాబా నయనాల ఎదురుగా తిరుగుతూ ఉంటారు. ఎందుకంటే బాబా కూడా పిల్లలు లేకుండా ఉండలేరు. పిల్లలు కూడా ఏదైనా పరిస్థితి వస్తే బాబాని మర్చిపోరు, బాబా దగ్గరకి వచ్చేస్తారు. ఈ బంధమే అలాంటిది, మర్చిపోలేనిది. బాబా అంటారు నా గారాభ పిల్లలు అని, పిల్లలతో మనస్సు యొక్క సంబంధం, సదా మనస్సులోనే ఉంటారు. బాబా కూడా పిల్లలు లేకుండా ఉండలేరు, పిల్లలు కూడా బాబా లేకుండా ఉండలేరు. ఎలాగైతే ఈరోజు స్థూలంగా సన్ముఖంగా కలుసుకుంటున్నారో అలాగే బాబా కూడా పిల్లలని ప్రత్యక్షం చేసుకుని కలుసుకుంటూ ఉంటారు. పిల్లలు కూడా కలుసుకుంటూ ఉంటారు కదా! అయితే అందరు ఈరోజు నుండి ఏమి ఉన్నతి చేసుకుంటారు? ఎలా ముందుకి వెళ్తారు? ముందుకి వెళ్ళటం అంటే మనస్సులో బాప్‌దాదాని లీనం చేసుకోవటం. మనస్సులోని విషయాలను ఎప్పుడూ మర్చిపోలేరు, అయితే మనస్సులో సదా బాబా స్మృతి ఉంటుంది కదా. ఉంటుంది కదా! మనస్సులో ఉంటుంది, ఎదురుగా ఉండే విషయం వేరు కానీ మనస్సులో అయితే ఎప్పుడు కావాలంటే అప్పుడు బాబాని కలుసుకోవచ్చు. మరియు బాబా కూడా కలుసుకుంటూ ఉంటారు. పిల్లలు లేకుండా బాబాకి కూడా శాంతిగా అనిపించదు. ఈ సంగమయుగంలో సదా తండ్రి మరియు పిల్లలు కలుసుకునే పాత్ర తయారై ఉంది. ఎవరు ఎంత జ్ఞాపకం చేస్తే అంత ప్రత్యక్షం చేసుకోగలరు. సన్ముఖంగా కలుసుకునే కార్యక్రమం తయారుచేస్తే బాప్‌దాదా కూడా చాలా సంతోషం అవుతారు.

Created by Universal Document Converter

పిల్లలు అయితే ఎలాగు సంతోషంగా ఉంటారు కానీ బాబాకి కూడా సంతోషంగా అనిపిస్తుంది. అయితే అందరు సదా సంతోషంగా ఉండాలి. సంతోషంగా ఉంటున్నారా లేక అప్పుడప్పుడు మధ్యమధ్యలో వేరే స్థితి కూడా ఉంటుందా? మాయ యొక్క ఏ రూపంతో అయినా సదా రక్షణగా ఉండి సంతోషంగా ఉండాలి ఎందుకంటే మాయ రకరకాల రూపాలలో వస్తుంది. కేవలం సంతోషం అనే విషయంలోనే కాదు, ఆలోచనల రూపంలో కూడా మాయ తనవారిగా చేసుకుంటుంది. అందువలన ఇప్పుడు ఈ మిలనం తర్వాత సదా మనస్సులో బాబాని కూర్చోబెట్టుకోండి. మనోభిరామునికి మనస్సే ఇష్టం. మనస్సులో జ్ఞాపకం చేసుకుంటే అన్ని వైపుల నుండి ఆ స్మృతి చేరుకుంటుంది. తక్కువలో తక్కువ ప్రతీ ఒక్కరు అమృతవేళ అయితే కలుసుకుంటున్నారు కదా! రోజూ అమృతవేళ కలయిక జరుపుకునేవారు చేతులెత్తండి. ప్రతీ చోట అమృతవేళని పాటిస్తున్నారు కదా, ప్రయత్నం బాగా చేస్తున్నారు. అమృతవేళకి గొప్పతనం ఇస్తున్నారు. కానీ అప్పుడప్పుడు అమృతవేళ లేచేవారు ఇంకా ముందుకి వెళ్ళాలి. ఎందుకంటే అమృతవేళ రోజు యొక్క ఆరంభం, కనుక ఆ సమయంలో తప్పకుండా స్మృతిలో ఉండాలి. ఆ ప్రభావం రోజంతటిపై పడుతుంది. అందరు సంతోషంగా ఉంటున్నారా లేక మధ్యలో మాయ అవకాశం తీసుకుంటుందా? సంతోషాన్ని పోగొట్టుకోకూడదు. మాయ వచ్చినా కానీ వెంటనే బాబాకి చెప్పుకుని పరివర్తన అయిపోవాలి. ఒకవేళ బాబాకి చెప్పుకోలేకపోతే నిమిత్తమైన పెద్దవారికి చెప్పుకోండి. ఏ విషయాన్ని ఒక రోజు కంటే ఎక్కువ పెంచకూడదు లేదంటే అదే అలవాటు అయిపోతుంది. అందువలన అమృతవేళ యొక్క అమృతం త్రాగటం అవసరం. అందువలన తప్పకుండా ఈ సమయాన్ని సఫలం చేసుకోవాలి. అందరూ సంతోషంగా ఉన్నారు మరియు సంతోషంగా ఉంటారు. చిన్న చిన్న విషయాలు వచ్చినా కానీ సంతోషం పోకూడదు. అకస్మాత్తుగా ఎవరు చూసినా కానీ సదా సంతోషవంతంగా కనిపించాలి.

పార్టీలతో ముఖ్య మహావాక్యాలు – యజ్ఞసేవకి అవకాశం తీస్కోవాలి. అన్ని సబ్జక్టులలో అవకాశం తీసుకునే ఆల్‌రౌండర్ అవ్వాలి.

**క్రొత్త సంవత్సరంలో తీవ్ర పురుషార్థంపై ధ్యాస పెట్టుకుని సదా ముందుకి వెళ్తూ ఉండండి, పరిశీలించుకుని స్వయాన్ని పరివర్తన చేసుకోవాలి, అంతిమ పరీక్ష అకస్మాత్తుగా రానున్నది అందువలన ప్రతీ సబ్జక్టులో పాస్ మార్కులు తీసుకోవాలి, సదా బాబాతో పాటు ఉండాలి మరియు బాబాతో పాటు రాజ్యంలోకి రావాలి ...25-12-2014**

నూతన సంవత్సరం యొక్క నవీనత యొక్క శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. బాప్‌దాదా తన తీవ్ర పురుషార్థి పిల్లలను చూసి పిల్లలందరికీ నూతన సంవత్సరం యొక్క నవీనత యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ నూతన సంవత్సరం యొక్క ప్రారంభంలో నూతన సంవత్సర సంధర్భంగా ప్రతీ బిడ్డ మనసా, వాచా, సంబంధ, సంప్రదింపుల్లో స్వయంలో నవీనత తప్పక తీసుకువచ్చే లక్ష్యాన్ని పెట్టుకుని ప్రత్యక్షంలోకి తీసుకు రావాలనుకుంటున్నారు. పురుషార్థంలో వేయాల్సిన అడుగుని, విశేషతని బుద్ధిలో పెట్టుకుని ఉండి ఉంటారు. అందరూ నడుస్తున్నారు, కానీ పురుషార్థం అంటేనే అడుగు ముందుకి వేయటం అని అర్థం. అయితే బాప్‌దాదా చూశారు,


Created by Universal Document Converter

ప్రతీ ఒక్కరు తమ పురుషార్ధాన్ని ముమ్ముందుకి తీసుకువెళ్ళటంలో శ్రేష్ఠ సంకల్పం చేసి ఉంటారు. ఎవరైతే స్వయం కోసం ముందుకి వెళ్ళాలనే సంకల్పం చేసి ఉన్నారో వారు చేతులెత్తండి. వెనుక ఉన్నవారు కూడా చేతులెత్తండి సంకల్పం చేసి ఉంటే. సంగమయుగం అంటేనే అడుగులను ముందుకి వేసే యుగం. కనుక స్వయం కోసం ముందుకి వెళ్ళాలనే సాధనం లేదా విధి తప్పక తయారుచేసుకుని ఉంటారు.స్వయం కోసం సహజ మరియు శ్రేష్ఠ సాధనాన్ని లక్ష్యం రూపంలో తప్పక ప్రత్యక్షంగా పెట్టుకుని ఉంటారు. ఎవరైతే భవిష్యత్తు కోసం ఏదొక మనసా, వాచా, కర్మణా మరియు సంబంధ సంప్రదింపుల్లో అడుగు ముందుకి వేయాలనే లక్ష్యం పెట్టుకుని ఉంటారు కదా! వారు చేతులెత్తండి. మంచిది. చేతులైతే చాలా బాగా ఎత్తారు. వెనుక ఉన్నవారు కూడా చేతులెత్తుతున్నారు. చేతులు కొంచెం పైకి ఎత్తండి. ఇలా పైకి. చేతులు బాగా ఎత్తుతున్నారు. బాప్‌దాదా పురుషార్ధం యొక్క చేతులను చూసి సంతోషిస్తున్నారు. లక్ష్యం మరియు లక్షణాలు వెనువెంట ఉంటాయి. ఇలాంటి ప్లాన్ మీ కోసం తయారుచేసుకుని ఉంటారు. తయారుచేసుకున్నారు కూడా. బాప్‌దాదా చూశారు, చాలామంది పిల్లలు తమ కోసం ప్లాన్ తయారు చేసుకున్నారు మరియు బాప్‌దాదా సంతోషిస్తున్నారు - ప్లాన్ మరియు ప్రత్యక్షం, లక్ష్యం ఏది పెట్టుకున్నారో ఆ లక్ష్యాన్ని తప్పక పూర్తి చేస్తారు అని. చేస్తారు కదా! దీనికి చేతులెత్తండి. మంచిది, చేస్తారా? ఎందుకంటే స్వయం బాప్‌దాదా కూడా ప్రతీ బిడ్డ యొక్క లెక్కలఖాతాను సమయాన్నిబట్టి చూస్తూ ఉంటారు. మరియు వెనువెంట ఇంకా ముమ్ముందుకి తీసుకువెళ్ళాలనే వరదానాన్ని కూడా ఇస్తారు. బాప్‌దాదా చూశారు, లక్ష్యం అయితే చాలామంది బాగా పెట్టుకున్నారు కానీ నడుస్తూ నడుస్తూ కొన్ని పరిస్థితులు లక్ష్యాన్ని కొంచెం ఢీలా చేసేస్తున్నాయి. లక్ష్యం బాగా పెట్టుకున్నారు మరియు ఆ లక్ష్యాన్ని చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు కానీ దాంతో పాటు ముందుకి వెళ్ళటంలో కొంచెంగా తేడా కనిపిస్తుంది. అయినా కానీ ఎక్కువమందికి లక్ష్యం మంచిగా ఉండడాన్ని బాప్‌దాదా చూశారు. ఇప్పుడు లక్ష్యం మరియు లక్షణాలు రెండూ వెనువెంట ఉండాలి, ఈ ధ్యాస పెట్టుకోవాలి, ఇదే అవసరం. ఆలోచించారు మరియు చేశారు. రెండూ వెనువెంట జరగటం అవసరం. ఏవొక పరిస్థితులు అయితే వస్తూ ఉంటాయి, ఇవన్నీ చిన్న చిన్న పరీక్షలు కానీ వీటిని దాటుకుంటూ ముందుకి వెళ్ళాలి, ఈ విషయంపై చాలా ధ్యాస పెట్టాలి. ఎందుకంటే బాప్‌దాదా దగ్గర ప్రతీ బిడ్డ యొక్క రికార్డ్ ఉంటుంది. ఎలాగైతే మీరు మీ రికార్డ్ చూసుకుంటారో అలాగే బాప్‌దాదా కూడా ప్రతీ బిడ్డ యొక్క రికార్డ్ మధ్యమధ్యలో చూస్తూ ఉంటారు. లక్ష్యం చాలా బావుంటుంది, ప్లాన్ తయారుచేసే సమయంలో కూడా చాలా ఉత్సాహ ఉల్లాసాలతో తయారు చేస్తున్నారు కానీ ఆ తర్వాత ధ్యాస పెట్టవలసి ఉంటుంది ఎందుకంటే మీ అందరికీ తెలుసు, లక్ష్యాన్ని పూర్తి చేసేటందుకు కొంచెం ధ్యాస పెడుతున్నారు అందరు కానీ నెంబరువారీ. అయితే స్వయాన్ని ఏ నెంబర్‌లో ఉన్నట్లు భావిస్తున్నారు, బాబా చూశారు, తెలివి అయితే చాలా బావుంది, తెలివితో పాటు స్వయం యొక్క పరిశీలన కూడా బాగా చేసుకుంటున్నారు. కానీ నడుస్తూ నడుస్తూ ఏదొక విషయం ఎలా వస్తుందంటే తీవ్ర పురుషార్ధాన్ని సాధారణ పురుషార్ధంలోకి మార్చేస్తుంది. మరియు బాప్‌దాదా ఒకొక్కరినీ చూసి చెప్తున్నది ఇదే - ధ్యాస అవినాశిగా ఉండాలి, విషయాలు వస్తాయి కానీ ఆ విషయాల కారణంగా మీ ధ్యాస తగ్గకూడదు. బాప్‌దాదా చూశారు, మామూలుగా అయితే కొంతమంది పిల్లలు లక్ష్యం బాగా పెట్టుకుంటున్నారు మరియు నడుస్తున్నారు కూడా కానీ....,

Created by Universal Document Converter

కానీ కానీ అనేది వస్తుంది. సమయం ఇప్పుడు మీ అందరి కోసం ఎదురుచూస్తూ ఉంది. లక్ష్యం మంచిగా ఉంది, పరిశీలన కూడా బావుంది కానీ మధ్యమధ్యలో కొన్ని కొన్ని విషయాలు తమ వైపుకి ఆకర్షించు కుంటున్నాయి. అంతిమ ఫలితం అకస్మాత్తుగా వస్తుంది. దీని కోసం ఏ తారీఖు నిర్ణయించబడదు.

బాప్‌దాదా ప్రతీ బిడ్డని పురుషార్థం యొక్క విధితో మొదటినెంబరుగా చూడాలనుకుంటున్నారు మరియు బాప్‌దాదా చూశారు, ప్రతీ బిడ్డ కూడా ఇదే కోరుకుంటున్నారు కానీ అక్కడక్కడ సోమరితనం యొక్క సాంగత్యం అనే రంగు అంటుకుంటుంది. అయిపోతుందిలే, రెండింటినీ అనుభవం అయితే చేసుకున్నారు. ఆ సమయానికి అనుకుని దానిపై ధ్యాస పెట్టేస్తాం అని అనుకుంటున్నారు. కానీ ధ్యాస పెట్టిన దాని యొక్క లెక్క ఉంటుంది. చాలాకాలం ధ్యాస పెట్టారా లేక చాలాకాలంలో మధ్యమధ్యలో సాధారణంగా గడిపేశారా, ఈ ఫలితం ఎక్కువగా ఉంది. సాధారణత యొక్క సంస్కారం ఉండకూడదు. కానీ అప్పుడప్పుడు ఒకవిధంగా అప్పుడప్పుడు ఇంకో విధంగా ఉంటున్నారు. అయితే బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే సదా మీపైన మీకు దృష్టి ఉండాలి, సాధారణత ఉండకూడదు. ఇప్పుడైతే మీరందరు పాతవారు అనే జాబితాలో ఉన్నారు, కొత్తవారు కొద్దిమంది ఉన్నారు కానీ ఎక్కువమంది పాతవారు అనే జాబితాలోనే ఉన్నారు. అంతిమ పరీక్ష అకస్మాత్తుగా రానున్నది, తారీఖు నిర్ణయం అవ్వదు. కనుక ఎవరైనా కానీ మీ విశేషతను సదాకాలికంగా తయారు చేసుకోవటం అనేది అవసరం. ఎందుకంటే పరీక్ష ఎల్లవేళలా ఉండదు. డ్రామానుసారం మధ్యమధ్యలోనే పరీక్ష వస్తుంది అందువలన సదా ధ్యాస పెట్టాలి. ధ్యాస కూడా చాలా పెడుతున్నారు, అలాంటి వారిని బాప్‌దాదా తీవ్ర పురుషార్థుల జాబితాలో పెడుతున్నారు. ధ్యాస పెడుతున్నారు కానీ కొంచెం సమయం తీవ్రంగా పెడుతున్నారు, మధ్యమధ్యలో కొంచెం సమయం మరలా పరీక్షలు వస్తున్నాయి, అందువలన తేడా వచ్చేస్తుంది.

అయితే బాప్‌దాదా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు, బాప్‌దాదా చూశారు, రోజురోజుకీ స్వయంపై ధ్యాస అయితే తప్పకుండా పెడుతున్నారు, స్వయంపై ధ్యాస వదిలిపెట్టడం లేదు కానీ నెంబరువారీగా ఉన్నారు. మరియు బాప్‌దాదా మధ్యమధ్యలో సంఘటిత రూపంలో కలుసుకోవటంపై విశేష ధ్యాస ఇప్పిస్తున్నారు కానీ ప్రతీ ఒక్కరి పురుషార్థం యొక్క వేగంలో తేడా ఉండటం చూశారు. దీంట్లో కొంచెం సోమరితనం వచ్చేస్తుంది. అయిపోతుంది, అయిపోతుంది.... ఇలా కొంచెం సోమరితనం కలిసిపోతుంది. అయినా కానీ బాప్‌దాదా అంటున్నారు, కోట్లలో కొద్దిమందిలో ఒకరు అయినా కానీ కోట్లలో కొద్దిమంది అయిన మీపై ధ్యాస ఉండాలి. మరియు బాప్‌దాదాకి తెలుసు, అంతిమ పరీక్ష అకస్మాత్తుగా రానున్నది, పరిస్థితులు కూడా అలాగే ఉంటాయి అందువలన మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. బాప్‌దాదా ఎలా కోరుకుంటున్నారో, చెప్తున్నారో ఆ రకంగా నా పరిశీలన ఉందా? బాప్‌దాదా ఏమి కోరకుంటున్నారో వినటం అయితే వింటూనే ఉంటున్నారు. తక్కువలో తక్కువ రాత్రి నిద్రపోయే ముందు ప్రతీ రోజు పరిశీలించుకోవటం అవసరం. ఎందుకంటే కార్యవ్యవహారాల్లో అలసిపోతారు కదా, కనుక సమయం తీస్తున్నా కానీ అలసట తన వైపుకి ఆకర్షించేసుకుంటుంది. కనుక బాప్‌దాదా సమయాన్ని చూసి మరలా కూడా ధ్యాస ఇప్పిస్తూ ఉంటున్నారు. ధ్యాస పెట్టడంలో ఎప్పుడూ సోమరిగా కాకూడదు. బాప్‌దాదా చూస్తున్నారు, పురుషార్థం చాలా పద్ధతిగా చేస్తున్నారు, ధ్యాస కూడా పెడుతున్నారు, పూర్తిగా సోమరిగా అయితే లేరు కానీ


Created by Universal Document Converter

సమయం అకస్మాత్తుగా రానున్నది. సమయం ఎప్పుడైనా రావచ్చు అందువలన బాప్‌దాదా కూడా సహజంగా ఇదే అనుకుంటున్నారు, ప్రతీ బిడ్డకి చెప్తున్నారు - దయచేసి ధ్యాస పెట్టండి. ప్రతీ సబ్జక్టులో తక్కువలో తక్కువ పాస్ మార్కులు అయినా రావాలి. నెంబర్ కొంచెం వెనుక ఉండటం అనేది వేరే విషయం కానీ ధ్యాస
ఉందా? పరివర్తన ఉందా? అని పరిశీలించుకోండి. సోమరితనం అయితే రావటం లేదు కదా! అయిపోతుందిలే, అయిపోతుంది.... ఇదేమీ గొప్ప కాదు... దీనినే అంటారు ధ్యాస పెట్టటంలో సోమరితనం అని. అయితే బాప్‌దాదా ప్రతీ బిడ్డ యొక్క అనగా ఎక్కువమంది పురుషార్థం చూసి సంతోషిస్తున్నారు కానీ మధ్యమధ్యలో మాయ అవకాశం తీసుకుంటూ ఉంటుంది. కనుక బాప్‌దాదా శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు కానీ వెనువెంట ధ్యాస పెట్టమని చెప్తున్నారు. ధ్యాస పెట్టటం అంటే ఆందోళన లేకపోవటం. ఏ సబ్జక్టులో అయినా, ఏ రకంగానైనా ధ్యాస పూర్తిగా ఉండాలి. ఏదో కొంచెమే కదా పర్వాలేదు అని అనుకోకండి. ఒకొక్కసారి ఒక్కటి తక్కువైనా కానీ చాలా నష్టం జరుగుతుంది. అందువలన బాప్‌దాదా ఒక్క బిడ్డని కూడా సాధారణ పురుషార్థిగా చూడాలనుకోవటం లేదు. ఈ సంఘటన అయితే మధ్యమధ్యలో జరుగుతూ ఉంటుంది. మంచిదే, సంఘటనని చూసి మరియు బాప్‌దాదాతో కలుసుకోవటం వలన ఉల్లాసంలోకి వచ్చేస్తున్నారు కానీ ఈ ఉల్లాసం ఇక ముందు కూడా ఉండాలి, చిన్న చిన్న విషయాలు పురుషార్థాన్ని సమాప్తి చేయటం లేదు కానీ కొంచెం బలహీనం చేస్తున్నాయి. అయినా కానీ మధ్యలో ఎక్కువలో ఎక్కువ మంది బాప్‌దాదాతో కలుసుకునే కార్యక్రమం ఏదొకటి తయారుచేస్తున్నారు కనుక బాప్‌దాదా సంతోషిస్తున్నారు. సమ్ముఖంగా కలుసుకోవటం ద్వారా ఉత్సాహ ఉల్లాసాలు పెరుగుతాయి. ఇది అయితే బాప్‌దాదా కూడా చూస్తున్నారు. అందువలన అందరు మిమ్మల్ని మీరు భాద్యతాయుతంగా భావించి పరిశీలించుకోండి, మీకు మీరు జాగ్రత్తగా ఉండండి. అందరు బావున్నారా? చేతులెత్తండి. చేతులెత్తుతున్నారు అది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. పిల్లలు కూడా చతురులు కదా! ఆ సమయంలో బావున్నాం కాబట్టి చేతులెత్తాం అని అంటున్నారు. ఇది కూడా నిజమే కానీ మీరందరు ఇతరులను కూడా ముందుకి తీసుకువెళ్ళేవారు. బాగా నడుస్తున్నారు అది అయితే సరే బాబా కూడా ఒప్పుకుంటున్నారు కానీ ఈ సర్టిఫికెట్ సదా ఉండాలి. అంటే మీపై మీకు ఇంత ధ్యాస సదా ఉండాలి, అప్పుడు ఏమవుతుంది? బాప్‌దాదా కూడా సంతోషిస్తారు మరియు పురుషార్థం చేసే మీరు కూడా బావుంటారు. మీతో పాటు ఉన్నవారు కూడా బావుంటారు. అయితే పురుషార్థం బావుంది కదా. చేతులు ఎత్తినప్పుడు బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. బాప్‌దాదా అనుకుంటున్నారు, చేతులెత్తాం అని కొందరు అంటున్నారు. ఎత్తారు సరే ఎత్తినవారికి ఇక ముందు కొరకు శక్తి లభిస్తుంది కదా! మీలో మీరు అనుకుంటారు కదా - ఒకవేళ రేపే ఎవరికైనా పరీక్ష వచ్చిందనుకోండి అప్పుడు ఆలోచన అయితే నడుస్తుంది కదా నేను దేని కోసం చేయి ఎత్తాను అని అనుకుని స్వయాన్ని సరి చేసుకుని ముందుకి వెళ్తారు. బాప్‌దాదా కోరుకునేది ఇదే, ఎలాగైతే ఇప్పుడు అందరు చాలా సంతోషంగా బాబాతో కలిసి కూర్చున్నారో అలాగే అంతిమంలో కూడా అలాగే ఉండాలి అని. ప్రతీ విషయంలో పాస్ పాస్ పాస్. ఆలోచిస్తాం, చేస్తాం అనకూడదు, పాస్ అయ్యి తీరాలి. ఏమనుకుంటున్నారు? పాస్ అవుతారా? లేక కొంచెం కొంచెం అవుతారా? ఇప్పుడు ఇక పాస్ అయ్యే తీరతాం అని భావించేవారు చేయి ఎత్తండి. చేయి ఎత్తుతున్నారు, బాప్‌దాదా

Created by Universal Document Converter

సంతోషిస్తున్నారు, బాగా అనిపిస్తుంది. ఉల్లాసం ఉంది కానీ చాలా చిన్న చిన్న విషయాలు విఘ్నం వేసేస్తున్నాయి. ఇప్పుడు వీటిని తొలగించుకునే ప్రయత్నం చేయండి. ఇక నుండి అలా అవ్వదు అని అనుకుంటున్నారు కూడా అయినా కానీ మరలా అయిపోతుంది. ఇప్పటి వరకు వచ్చిన ఫలితం బట్టి ఇప్పటి నుండి పరివర్తన అవ్వాలి, స్వయాన్ని పరివర్తన చేసుకోవాలి అని అనుకునేవారు చేయి ఎత్తండి. చేయి ఎంత బాగా ఎత్తుతున్నారంటే అది చూసి బాప్‌దాదా సంతోషం అయిపోతున్నారు. మంచిది. బాప్‌దాదా తోడుగా ఉన్నారు, చేయి అందిస్తున్నారు అయినా కానీ బాప్‌దాదాని సదా తోడు పెట్టుకోవాలి కదా! ఇక్కడ అయితే రెండు గంటలు తోడుగా ఉంటారు. సదా ఇలాగే బాబా తోడుగా ఉన్నట్లు అనుభవం చేస్కోండి అంతే. మిమ్మల్ని మీరు ఒంటరిగా చేసుకోకండి, బాప్‌దాదాని సదా తోడు పెట్టుకోండి.

అయితే ఇప్పుడు అందరు మరలా బాప్‌దాదాని కలుసుకునేటంత వరకు ఇలాగే చేయి పట్టుకుని ఉంటారా? దీని కొరకు రెండు చేతులూ ఎత్తండి. అయితే ఇప్పుడు ఇక తప్పకుండా ప్రతీరోజు రాత్రి బాప్‌దాదాని ఎదురుగా పెట్టుకుని, ప్రత్యక్షం చేసుకుని మీ ఫలితం చెప్పి బాప్‌దాదాని సంతోషపరచాలి. మనసా, వాచా, కర్మణాలో ఏ పొరపాటు జరగలేదు కదా? అని. ఇలా చేస్తారా? దీని కొరకు చేయి ఎత్తండి. మంచిది, చేయి అయితే ఎత్తారు, బాప్‌దాదా సంతోషం అయ్యారు కానీ ఎప్పుడైనా ఏదైనా జరిగితే కనుక మీతో పాటు ఉన్నవారికి, అంటే పురుషార్థులకి చెప్పుకుని ఇక ముందు కోసం ప్రతిజ్ఞ చేయండి. ఎవరికి ప్రతిజ్ఞ చేయకండి కానీ మీతో మీరు ప్రతిజ్ఞ చేయండి. బాబాని ఎదురుగా పెట్టుకుని ప్రతిజ్ఞ చేయండి. ఎందుకంటే ఫలితాన్ని సమయం కూడా లెక్కిస్తుంది కదా! ఎంత సమయం ఉన్నారనేది. ఆ సమయంలో అయితే సరిగ్గానే ఉన్నారు. చాలా బావున్నారు, కానీ అంతిమ ఫలితంలో సమయం కూడా పరిశీలించబడుతుంది కదా! అందువలన ఇప్పుడు ప్రతీరోజూ రాత్రి మీతో మీరు ఈ సభ పెట్టుకోండి, మీరు చేయి ఎత్తారు అని గుర్తు చేస్కోండి. నేను బాబా ఎదుట ఏ విషయం గురించి చేయి ఎత్తాను అని గుర్తు చేస్కోండి. చేస్తారా లేక ఆలోచిస్తారా? అంత ధైర్యం ఉందా? ఈరోజు ఏదైతే సంపూర్ణంగా అవుతాం అని ఆలోచించారో అది అవినాశిగా ఉండాలి. ఉంటుంది కదా! జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఈరోజు మనస్పూర్వకంగా ఈ సభ మధ్యలో మిమ్మల్ని మీరు చూస్కోండి. అందరు చూస్తున్నారు అని ఆలోచించకండి. బాబా ఎదుట ప్రతిజ్ఞ చేస్తున్నారు, బాబా చూస్తున్నారు అంటే అందరు చూస్తున్నట్లే. చేయగలరా ఇలా? ఎవరిలో ధైర్యం ఉందో; ఇక ముందు ఏదైతే మధ్యమధ్యలో కొంచెంగా ఏ కారణంగానైనా కారణాలు అయితే వస్తూ ఉంటాయి కానీ ఏ కారణంగానైనా కానీ మీ సంపూర్ణత అనే ఆసనాన్ని వదలరు కదా! అలాంటివారు చేయి ఎత్తండి. మంచిది.

శుభాకాంక్షలు. ఇప్పుడు ఎవరైతే చేయి ఎత్తలేదో వారికైతే సిగ్గు అనిపించి ఉండవచ్చు అందువలన చేయి ఎత్తకపోయినా కానీ ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి. చేయి ఎత్తి చేసి చూపిస్తాం అనేవారు చేయి ఎత్తండి. చేయి ఎత్తించేది ఎందుకంటే మామూలుగా అయితే ఫలితం ఏమి రానున్నదో బాబాకి అయితే తెలుసు కానీ చేయి ఎత్తించటం ద్వారా చేయి ఎత్తినందుకు అది మీకు ఉపయోగపడుతుంది. ఇంతమంది సంఘటన మధ్యలో చేయి ఎత్తారంటే ఇదేమైనా తక్కువ విషయమా? అందువలన ఇప్పుడు ఇది ఆలోచించండి – పరివర్తన అనే మాట యొక్క అర్థం ఏమిటి? మంచిది. ఇప్పుడైతే సాహసించారు కదా! ఇలా ప్రతిజ్ఞ చేసి కూడా మరలా చేయకపోతే ప్రతిజ్ఞ చేసిన వారి

Created by Universal Document Converter

వరుసలోకి అయితే వస్తారు కదా! ఎప్పుడైనా అలాంటి సమయం వచ్చినప్పుడు, నేను సభ మధ్యలో చేయి ఎత్తాను అని గుర్తు చేస్కోండి. మీకే లాభం. బాబా అయితే ఎలాగు సంతోషం అవుతారు కానీ చేయాల్సింది మాత్రం మీరే కదా! ఎప్పుడైనా ఏ పరిస్థితి అయినా వస్తే మీరు ఎత్తిన చేయిని గుర్తు తెచ్చుకోండి. దాని వలన కూడా మీకు సహాయం లభిస్తుంది. మామూలుగా గుర్తు చేసుకోవటం కాదు, ఇంతమంది సోదరీసోదరుల మధ్యలో మీరు మనస్పూర్వకంగా ప్రతిజ్ఞ చేశారు అని గుర్తు చేసుకుంటే అప్పుడు సహాయం లభిస్తుంది. ఎందుకంటే బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ఏ పిల్లలైతే ఇక్కడ హాజరై ఉన్నారో వారు ధైర్యం అయితే పెట్టుకుంటున్నారు కదా! తయారవ్వాలి అని అయితే అనకుంటున్నారు కదా! లేకపోతే చేయి ఎందుకు ఎత్తుతారు! ఎత్తకపోయినా ఎవరు చూస్తారు మిమ్మల్ని? తయారవ్వాలి అనుకుంటున్నారు, ధైర్యం పెట్టుకుంటున్నారు కానీ ఆ ధైర్యానికి నీరు పోస్తూ ఉండండి. ప్రతిజ్ఞ చేసి వదిలేస్తున్నారంతే. ఈ చేతిని సదా గుర్తు పెట్టుకోండి. ఎంత పెద్ద సభ ఇది, బాబా అయితే ఉండనే ఉన్నారు. బాబా ఎదురుగానే కాదు ఇంతమంది బ్రాహ్మణుల ఎదురుగా సంకల్పం చేశారు దానిని తేలికగా వదిలేయకండి, మీరు కూడా తయారుకావాలనుకుంటున్నారు అందుకే చేయి ఎత్తుతున్నారు కదా! చేయి ఎత్తలేదు అని చెప్పటానికి లేదు. ఎందుకంటే మనస్సుతో అనుకున్నారు అందుకే చేయి ఎత్తారు. దానిని ముందుకి తీసుకెళ్తూ ఉండండి. విషయాలను చూడకుండా ముందుకి వెళ్ళే విషయం గురించి ఆలోచించండి. తయారైపోతారు. ఎవరు తయారవుతారు? మీరే కదా తయారవ్వాల్సింది. అందువలన మీపై మీరు నమ్మకం ఉంచండి. ఏదైతే చెప్పారో అది చేసి చూపించాలి. సరేనా! ఇచ్చిన మాటని గుర్తుంచుకోమని మామూలుగా కూడా చెప్తారు కదా! ఇక ముందు ఏదైనా జరిగినా కానీ అప్పుడు ఇప్పటి ఈ విషయం గుర్తుంచుకోండి. ఇప్పుడు ఏదైతే చెప్తున్నారో అది మీరు ఇష్టపూర్వకంగానే చెప్పారు కదా! ఇష్టం కనుకే చేస్తాం అని అంటున్నారు కదా! ఇక ఇప్పుడు మిమ్మల్ని పక్కా చేసుకుంటూ ఉండండి. నేను ఏమి సంకల్పం చేశాను అని అమృతవేళ ఈ దృశ్యాన్ని ఎదురుగా తెచ్చుకోండి. మరియు బాప్‌దాదా, ఇంతమంది సోదరీసోదరులు మిమ్మల్ని చూసి సంతోషపడ్డారు, ఇంతమందికి మీరు సంతోషాన్నిచ్చారు. చేస్తాం అని చేయి ఎత్తారు కనుక అందరు సంతోషం అయ్యారు. అయితే ఇంతమంది సోదరీసోదరుల సంతోషాన్ని మర్చిపోకూడదు. గుర్తు ఉంచుకోగలరు కదా! ఉంచుకోగలరా? నేను అక్కడి వాయుమండలంలో ఇలా ఇలా అనుభవం చేసుకున్నాను అని గుర్తు ఉంటుందా? పరివర్తన అయితే అవ్వవలసిందే. పరివర్తన అవ్వకుండా అక్కడ కూడా తోడుగా ఉండలేరు. దూరంగా ఉంటారు. అది మీకు ఇష్టమనిపిస్తుందా? అంతిమంలో సత్యయుగానికి వెళ్ళినప్పుడు అయితే తెలియనే తెలియదు. కానీ అంతిమ ఫలితంలో ఏ నెంబరు వచ్చిందో తెలిసినప్పుడు ఏమవుతుంది? ఆ సమయంలో కూడా బాగా అనిపించదు కదా! అందువలన సంకల్పాన్ని ధృడంగా చేయండి. పరిస్థితులు అయితే వస్తాయి, ఇది తెలుసు కదా, అనుభవీలు కనుక చేయాల్సిందే, సంపూర్ణంగా అవ్వాల్సిందే ఈ నిశ్చయాన్ని పెట్టుకోండి. లక్ష్యం ఏమిటి? ఇక్కడ ఎంతమంది కూర్చున్నారో, ఎంతమంది వస్తున్నారో అందరి లక్ష్యం ఏమిటి? సంపూర్ణంగా అవ్వాలని కదా! ప్రతీ ఒక్కరు చూస్కోండి, రాత్రి వ్రాసుకోండి, లక్ష్యం ఏమిటి? చేయి ఎత్తాను కదా! లక్ష్యం అయితే ఉంది కానీ రోజంతా అలాంటి లక్షణాలతో నడవాలి. మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. ఇతరులు చేసినా చేయకపోయినా మిమ్మల్ని మీరు అయితే

Created by Universal Document Converter

పరిశీలించుకోండి.

అందరు సంతోషంగా ఉన్నారా? ఎంత సంతోషంగా ఉన్నారు? మంచిది, సంతోషాన్ని ఎప్పుడూ పోగొట్టుకోకూడదు. ఇది కలియుగ అంతిమం అయినా కానీ సంతోషంగా ఉన్నారు కదా! సంతోషంగా ఉన్నారు మరియు సదా సంతోషంగా ఉంటారు. సరిగ్గా చెప్పారా? దీంట్లో రెండు చేతులూ ఎత్తండి. మంచిది. ఎప్పుడైనా ఏదైనా విషయం వస్తే నేను సభలో ఇంతమంది బ్రాహ్మణుల మధ్యలో దేని గురించి చేయి ఎత్తాను అని గుర్తు చేస్కోండి. చేయి అయితే ఎత్తారు కదా ఇప్పుడు. దీంట్లో పక్కాగా ఉండాలి ఎందుకంటే సత్యయుగంలో కూడా తోడుగా ఉండాలి కదా! లేక వేరయిపోతారా? తోడుగానే ఉంటారు కదా! రాజ్యం చేసినా కానీ కలిసే చేస్తారు కదా! వేరు ఎలా అవుతారు అందువలన సదా గుర్తు పెట్టుకోండి - మీరు అర్ధకల్పం కలిసి ఉంటారు. ఆ తర్వాత ఎలా ఉన్నా కానీ అర్ధకల్పం అయితే కలిసే ఉంటారు. ఎవరైతే నిశ్చయబుద్ధిగా ఉన్నారో వారు ఏమనుకుంటున్నారు? ఆది నుండి అంతిమం వరకు కలిసే ఉంటారు రకరకాల రూపాల్లో. బాప్‌దాదా ఒక్క బిడ్డను కూడా వేరుగా అవ్వకూడదు అనుకుంటున్నారు. ప్రతీ బిడ్డ రోజూ అమృతవేళ గుర్తు తెచ్చుకోండి - కలిసి ఉన్నాము, కలిసి ఉంటాము, కలిసే రాజ్యం చేస్తాము. మంచిది. బాప్‌దాదాకి అయితే సంఘటన మంచిగా అనిపిస్తుంది. సమానంగా తయారైతే సత్యయుగంలో కూడా కలుస్తూ ఉంటారు. ఒకరికొకరు వస్తూ ఉంటారు, వెళ్తూ ఉంటారు, కలుసుకుంటూ ఉంటారు. అందరు కలిసే ఉంటారు కదా! కలిసి ఉండేవారు చేయి ఎత్తండి. మంచిది. పరస్పరంలో తోడుగా కలిసి ఉంటే ఎంత బావుంటుంది! వేరుగా ఉంటారు కానీ మనస్సుతో కలిసే ఉంటారు. వస్త్రం మారుతుంది కానీ మనస్సు మారదు. మంచిది, మరలా కలుస్తాను.

నలువైపుల ఉన్న పిల్లలందరికి విశేషంగా ప్రతీ ఒక్కరికీ ప్రియస్మృతులు స్వీకరించండి. ప్రతీ బిడ్డని చూసి బాప్‌దాదా ఎంతో సంతోషిస్తున్నారు. ఎక్కడి వారైనా కానీ విదేశీ అయినా, దేశీయులు అయినా కానీ బాబావారిగా అయిపోయారు. ఈ సంతోషం పిల్లలందరికీ ఉంది.

Created by Universal Document Converter